




'విజయం మాదే' - కలశాలపై కరసేవకులు







కళంకాన్ని కడిగివేయ...

కాల్పులలో మరణించిన కరసేవకుడు

అపలేరోయ్ ఆగబోదోయ్ రామభక్తుల మహోర్ఝురిని





కరసేవ

జ్వలించిన జాతీయత



రచన: రాంమాధవ్

నవభారతి ప్రచురణలు

ప్రథమ ముద్రణ
నవంబర్ 1990

ప్రచురణ:
నవభారతి ప్రచురణలు
3-4-705/4, నారాయణగూడ,
హైదరాబాద్-500 029.

టైప్ సెట్టింగ్:
ప్రసాద్ గ్రాఫిక్స్
3-6-115/5, హైదర్‌గూడా రోడ్,
హిమాయత్ నగర్ పోస్టాఫీసు ఎదురువీధి,
హైదరాబాద్-29.

ప్రింటింగ్:
జ్యోతి ప్రెస్
ఆఫ్ సెట్ ప్రింటర్స్
1-4-1000, గోల్కొండ క్రాస్‌రోడ్స్,
హైదరాబాద్.

ప్రతులకు:
సాహిత్య నికేతన్
3-4-852, బర్కత్‌పురా,
హైదరాబాద్ - 500 027.

వెల: 3.00

అయోధ్య అమరవీరుల శ్రద్ధా నిధికై పిలుపు

అయోధ్యలో రామమందిర పునర్నిర్మాణ కార్యక్రమంలో పోలీసుల తూటాలకు బలి అయిన వీర కరసేవకులకు నవభారతి శ్రద్ధాంజలి ఘటిస్తోంది. ములాయంసింగ్ జరిపిన మారణకాండను, నిరాయుధులైన శాంతికాముక కరసేవకులపై సాగించిన దమనకాండను 'నవభారతి' తీవ్రంగా గర్హిస్తోంది. పవిత్ర కార్యంలో ప్రాణాలు పోగొట్టుకొన్న సోదరుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తోంది. కేవలం సామభూతులతో, సంతాపాలతోగాక నష్టపోయిన మన బంధువుల కుటుంబాలకు అన్ని విధాలా మనమంతా చేయూతనివ్వాలి. ఆర్థికంగా కూడా ఆదుకొని కన్నీళ్ళు తుడవాలి. అందుకే అమరవీరులైన కరసేవకుల కుటుంబాల కోసం విరాళాలను విశ్వహిందూ పరిషత్ ఆహ్వానిస్తోంది. విరాళాలను పంపి తమవంతు సహకారాన్ని అందించవలసిందిగా 'నవభారతి' విజ్ఞప్తి చేస్తోంది.

చెక్కులు, డి.డి.లు పంపవలసిన చిరునామా:

Ayodya Hutatma Nidhi
Under Bharat Kalyan Pratisthan,
Viswa Hindu Parishad,
Sankata Mochan Ashram, R.K. Puram, NEW DELHI-110 022
Tel: 678992, 603495

దిగ్విజయంగా కరసేవ

అక్టోబర్ 30, 1990...

జాతిజాతంతా వేయికళ్ళతో ఎదురు చూస్తున్న రోజు...

కొందరి హృదయాలలో ఉద్వేగం... కొందరిలో ఉద్రేకం...

కొందరికేమో దిగులు... మరికొందరికేమో గుబులు...

మొత్తంమీద అందరికళ్ళూ ఆ దినంమీదే...

కాలెండర్ తేదీలు మారుతున్నకొద్దీ గుండెవేగం హెచ్చింది ప్రతి ఒక్కరికీ...

ఏం జరుగనున్నది! ఎవరు గెలువనున్నారు!

ఈ మహాసంగ్రామం పరిణామాలు ఎలా ఉండబోతున్నాయి!

జాతి యావత్తు ప్రశ్నించుకుంటోంది. తర్జనభర్జనలు పడుతోంది. వాదోపవాదాలు, సవాళ్ళు ప్రతిసవాళ్ళు నడుస్తూనే ఉన్నాయి.

అయినా కాలపురుషుడికి వీటితో ఏం సంబంధం... అయన తన పనితాను చేసుకుంటూపోతూనే ఉన్నాడు!

* * *

ఆరోజు రానేవచ్చింది. యావత్ప్రపంచ దృష్టి భారతదేశంవైపు... ఉత్తరప్రదేశ్ వైపు... అలా అలా ముందుకు... మరింత ముందుకు... అయోధ్యవైపు... అక్కడే... ఆ అయోధ్యపైనే నిలిచిపోయింది అందరిదృష్టి... ఊహించిన ఉద్విగ్న క్షణాలు దగ్గరౌతున్నకొద్దీ ఉత్కంఠ మరింత పెరిగిపోతోంది.

వందల సంఖ్యలో అక్కడ చేరిన దేశ విదేశీ పత్రికా విలేఖరులు, ఫోటోగ్రాఫర్లు ఆ చారిత్రాత్మక క్షణాలను తమ కెమేరాలలో, కలాలలో బంధించడానికి సిద్ధంగా కూర్చుని ఉన్నారు. అవును మరి! యావత్ప్రపంచానికి చారిత్రక నగ్న సత్యాలను పదిలంగా పంచిపెట్టవలసింది వారేకదా!

శతాబ్దాల సుషుప్తి నుండి ఒకజాతి నిద్రలేచే ఆ అద్భుత దృశ్యాలకోసం ఆతృతతో ఎదురుచూస్తున్నారువారు...

* * *

ఈ దేవోత్థాన ఏకాదశి-ఏటా అయోధ్యలో జరిగే దేవోత్థాన ఏకాదశిలాంటదికాదు. ఈరోజు భారతదేశ భవిష్యత్తుకు ఒక పెద్ద మలుపు కాబోతున్నరోజు. మరొక మహా సంగ్రామానికి జాతి సిద్ధమైనరోజు...

అందుకే యావత్ప్రపంచం రెప్ప వేయడం మరచి అయోధ్యవైపే చూస్తున్నది.

దేవోత్థాన ఏకాదశి... శ్రీ మహావిష్ణువు యోగనిద్రను వీడి జాగృతుడయ్యేరోజు... దేవతాగణమంతా తమ తమ నిద్రావస్థలనుండి మెల్కొనేరోజు మరొక విధంగా చెప్పాలంటే దైవీశక్తులు జాగృతమయ్యేరోజు...

అటువంటి మహత్తర పర్వదినాన భారతజాతి జాగృతమైంది. తమ అస్తిత్వాన్ని చాటి చెప్పేకునేందుకు... 60 కోట్ల ఆధునిక కాలపు దేవతలు... హిందూ సోదరులు సంకల్పం స్వీకరించారు...

ఈ జాగృతిని... ఈ సంకల్పాన్ని చాటి చెప్పడానికై పవిత్ర సరయూ తీరానగల అయోధ్యను వారెంచుకున్నారు...

అక్కడి రామజన్మభూమిలో భవ్య మందిర నిర్మాణానికి కరసేవను ప్రారంభించడం ద్వారా తమ సమైక్య సంకల్పశక్తిని ప్రపంచానికి తెలియజేయాలని నిశ్చయించారు.

అందుకే ఈ సందోహం...

అందుకే ఈ ఉద్విగ్నత...

* * *

అయోధ్యలో దృశ్యంమాత్రం అందుకు భిన్నంగా ఉంది.

భద్రతాదళాల ఉక్కుసంకెళ్ళలో చిక్కుకుని ఉంది అయోధ్య. దాదాపు 60 కంపెనీల భద్రతా దళాలు ఆ 80 వేల జనాభా ఉండే పట్టణంలో మోహరించాయి. అంటే సుమారుగా ఒక్కొక్క పౌరుడికి ఒక్కొక్క పోలీసన్నమాట...

పట్టణంలో ఎక్కడచూసినా బారికేడ్లు, రోడ్లకడ్డంగా డ్రమ్ములు, చెక్‌పోస్టులు, మువకమ్మీలతో నిర్మించిన అవరోధాలు... డజన్లకొద్దీ మెటల్ డిటెక్టర్లు ఆ ప్రాంతమంతా నిండిఉన్నాయి...

ఇవి చాలవన్నట్లు అక్టోబర్ 26వ తేదీనుండి పట్టణం నిరవధిక కర్ఫ్యూలో ఉంది. పొరపాటున ఏ ఒక్క వ్యక్తి వీధులలో కనిపించినా అతడికి కటకటాలేగతి...

ఏటా జరిగే 'పరిక్రమ'ను నిషేధించారు. పట్టణంలో అనేక కీలకప్రదేశాలలో క్లోజ్‌డ్ సర్క్యూట్ టెలివిజన్లను ఏర్పాటు చేశారు.

ఎందుకోసం ఇదంతా?...

"నా కంఠంలో ప్రాణం ఉండగా 'కరసేవ' జరుగనివ్వనన్న" ఒక 'అభినవ' కంసుడు తన ప్రతిజ్ఞ నిలబెట్టుకోవడం కోసమే...

ఈ ప్రతిజ్ఞ వెనుక ధర్మాధర్మాల, న్యాయాన్యాయాల విచక్షణలేదు... చరిత్ర జ్ఞానంలేదు. న్యాయస్థానాల పట్ల గౌరవంలేదు. ప్రజాభిప్రాయానికి విలువలేదు. ప్రాథమిక హక్కులపట్ల శ్రద్ధలేదు. అసలు ప్రజలకష్టాలు పట్టించుకునే తీరికేలేదు.

ఉన్నదల్లా ఒక్కటే... తనపట్టుదల, ప్రతిజ్ఞ నెరవేరాలి...
తన అధికార మదోన్మత్తత సాధించలేనిదేమీలేదని నిరూపించాలి.

* * *

రానేవచ్చింది నిర్ణయించిన ముహూర్తం. ఊపిరి బిగపట్టి నిలిచారు యావత్తు ప్రజానీకం. వారిలో ప్రజలున్నారు. పోలీసులున్నారు. పత్రికల వారున్నారు. కనురెప్పలు కదిలించినంత మాత్రానే... చరిత్రలో అపూర్వమైన ఒక క్షణాంశ ఘటనను కోల్పోతామేమోనన్న భయంతో అలాగే చూస్తూ నిలబడిఉన్నారు.

ఉన్నట్టుండి రెపరెపలాడుతూ భగవావతాకాలు వినీలాకాశంలో ఎత్తుగా భవ్యంగా ఎగరసాగాయి. 'జై శ్రీరాం' నినాదం భూనభోంతరాళాలను దద్దరిల్లజేసింది.


ఉలిక్కిపడ్డది ప్రజానీకం.

మరుక్షణం సంధించి విడిచిన బాణంలా దూసుకుపోయారు విలేఖరులు.

దేశ విదేశీ పత్రికా కార్యాలయాలన్నింటిలో గణగణమ్రోగాయి టెలీఫోన్ గంటలు. ఆ గంటలకోసమే ఎదురు చూస్తున్న పత్రికాధిపతులు ఆత్రంగా వాటిపైకి లంఘించారు.

రిసీవర్ పైకెత్తగానే ప్రపంచమంతా ఒక్కటే మాట ప్రతిధ్వనించింది.

'కరసేవ దిగ్విజయంగా ప్రారంభమైంది...'



* * *

ఏమిటీకరసేవ?

కరసేవ......కరసేవ......కరసేవ......

గత జూన్ 23-24 తేదీలనుండి యావద్భారత దేశంలోనూ, సమస్త ప్రపంచం లోనూ విపరీతంగా చర్చించ బడుతున్న అంశం ఇదే...! పత్రికలు వ్యాసాలురాశాయి. నాయకులు ఉపన్యాసాలు దంచారు. ప్రజలు విన్నారు. చదివారు. అర్థం చేసుకునే ప్రయత్నం చేశారు.

ఒక్కొక్కరికీ ఒక్కొక్క విధంగా అర్థమైంది కరసేవ. కొందరు మందిర

నిర్మాణమే కరసేవ అన్నారు. కొందరు మసీదును కూల్చడమే కరసేవ అన్నారు. ఇంకా రకరకాల వ్యాఖ్యలు... రకరకాల ప్రచారాలు...

అసలింతకీ ఎందుకీ కరసేవ? - ఏమిటీ కరసేవ?

* * *

అయోధ్యలో శ్రీరామచంద్రుని జన్మభూమిలో ఒక భవ్యమందిరం నిర్మించాలని హిందూ సమాజం సంకల్పించింది. అనాదిగా అక్కడొక ప్రాచీనమందిరం విలసిల్లుతూ వచ్చింది. క్రీ.శ. 1528లో అయోధ్యపై దండెత్తిన బాబర్ సేనాని మీర్‌బాంకీ, బాబర్ ఆదేశంపై ఆ దేవాలయాన్ని ధ్వంసంచేశాడు. అక్కడొక కట్టడాన్ని నిర్మించాడు... అయితే అణువణువునా రామమయమైన హిందూ సమాజం పోరాడింది... 400 ఏండ్లు పోరాడింది... 76 యుద్ధాలు చేసింది... 3 లక్షల ప్రాణాలను బలిదానం చేసింది. చివరికి స్వాతంత్ర్యానంతరం క్రీ.శ. 1949లో తిరిగి కట్టడాన్ని స్వాధీన పరచుకుని, అక్కడ బాలరాముని విగ్రహాన్ని ప్రతిష్ఠించింది. నాటి నుండి దేవాలయం మళ్ళీ పూర్వగౌరవంతో విరాజిల్లింది...

అయితే పూర్వగౌరవం మాత్రమేచాలదు. పూర్వ వైభవంకూడా తేవాలని సంకల్పించింది హిందూసమాజం. ఈ కృషికి విశ్వహిందూ పరిషత్, రామజన్మభూమి ముక్తి యజ్ఞ సమితులు సారధ్యం వహించాయి. పూర్వ వైభవంకోసం ఆ మందిరాన్ని పునర్నిర్మించాలని వారు నిర్ణయించారు.

ఆ నిర్ణయంమేరకు 1989 నవంబర్ 9వ తేదీన నూతన మందిరానికి శంకుస్థాపన... శిలాన్యాసం... జరిగింది. సరిగ్గా ఏడాది తరువాత... 1990 అక్టోబర్ 30న... ఈ రెండురోజులూ దేవోత్థాన ఏకాదశి అయింది... మందిర నిర్మాణకార్యం ప్రారంభించాలని సంకల్పించారు.

ఈ పవిత్ర కార్యంలో భాగస్వాములు కావాలన్న హిందువుల ఆకాంక్షలను దృష్టిలోపెట్టుకుని, సంకేతరూపంలో సమస్త హైందవ సమాజ ప్రతినిధుల సమక్షంలో, ఆ పర్వదినాన స్వచ్ఛంద సేవ... కరసేవ... ప్రారంభించాలన్నది యోజన.

కరసేవ కేవలం ఒక సంకేతంమాత్రమే. జాతిసంకల్పాన్ని, ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ప్రణాళిక మాత్రమే.

స్వార్థ రాజకీయనేతలు, మత ఛాందస నాయకులు కలిసి నిర్వివాదమైన ఈ పుణ్యకార్యాన్ని వివాదాస్పదం చేసే ప్రయత్నం చేశారు. అక్కడొక మసీదు ఉన్న దంటూ ముస్లిం ప్రజానీకంలో భ్రమను నిర్మాణం చేశారు. ఆ మసీదును కూల్చడమే కరసేవ అని ప్రచారం చేశారు. ఆ రకంగా ముస్లిం సమాజంలో భయభ్రాంతులను నిర్మాణంచేశారు. సెక్యులరిజమ్ అనే భ్రమాపూర్వక సిద్ధాంతం మరొకటి ఈ కుహనా నేతలకు వరప్రసాదంలా దొరికింది. దాని నడ్డంపెట్టుకుని హిందూ

సమాజాన్ని కూడా ఏదో పెద్ద మతతత్వ ప్రళయం విరుచుకు పడుతున్నదంటూ నమ్మించే ప్రయత్నం చేశారు.

ఇదంతా రాజకీయ స్వార్థంతో కొందరు మత, రాజకీయ నాయకులు చేస్తున్న దుష్ప్రచారం మాత్రమే. అయితే ఆమాటలను నమ్మి, కరసేవ అంటే మసీదును ధ్వంసం చేయడమేననికూడా కొందరు భావించడం ప్రారంభించారు.

మరొకప్రక్క హిందువులలో కూడా కరసేవ అంటే ఆరోజున అక్కడి బాబరీ కట్టడాన్ని కూల్చివేసి, దాని స్థానంలో విశ్వహిందూ పరిషత్ రూపొందించిన నమూనాలో దేవాలయం నిర్మాణం ప్రారంభం చేయడంగానే అర్థమైంది. ఇలా అర్థంచేసుకున్నవారిలో హిందూత్వ అభిమానులు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఆరోజున ఆ కట్టడం ధ్వంసంకాలేదని తెలిసివారెంతో చింతించారుకూడా!

ఎవరేమనుకున్నా కరసేవ అసలు లక్ష్యం విధ్వంసమూకాదు. నిర్మాణమూ కాదు... అది నిర్మాణకార్యక్రమ సంప్రదాయబద్ధ ప్రారంభం మాత్రమే. ఆరోజున శాస్త్రోక్తంగా పూజగావించి నిర్మాణకార్యం ప్రారంభించవలసివుంది. అది యావద్భారత దేశంనుండి వచ్చిన హిందూ సమాజ ప్రతినిధులైన కరసేవకుల సమక్షంలో...

నిస్సందేహంగా రామజన్మభూమిపై బాబరు కట్టించిన కట్టడం ఈ జాతికి కళంకమే. ఆ కళంకాన్ని తుడిచిపారవేయకతప్పదు. అయితే, దానినొక కళంకంగా కాక, ఒక పవిత్ర మత చిహ్నంగా భావించే ముస్లిం సమాజం ఇక్కడుంది. హిందువులకు ఇతర మతస్థుల విశ్వాసాలను గౌరవించడం సహజసిద్ధస్వభావం. అందుకే ఇంతకాలంగా ఆకట్టడానికై ఏమాత్రం నష్టంకలుగలేదు.

కట్టడాన్ని ధ్వంసం చేయడమే లక్ష్యమైతే దానికింత అట్టహాసం అవసరంలేదు. అదీగాక ఇంతకుముందు అనేక సందర్భాలలో వేల సంఖ్యలో రామజన్మభూమి కార్యకర్తలు అయోధ్యకు వచ్చారు. బజరంగ్ దళ్ తరవున ఈ సం. జూలైలో సంకల్పదివస్ అనే రామమందిర నిర్మాణ ప్రతిజ్ఞాస్వీకార కార్యక్రమం జరిగినప్పుడు 40 వేలమంది నవయువకులు అక్కడ సమావేశమయ్యారు. కళ్ళముందు ఆనాటి బాబర్ కరకు కసాయి కత్తుల కరాళనృత్యం ఆకట్టడంలో ప్రతిఫలిస్తున్నా, నరాలు చిట్లిపోయే ఆవేశం ఉప్పొంగుతున్నావారు సహనం పాటించారు. శిలాన్యాస సమయంలో లక్షలాదిమంది వచ్చారు. ఆనాడు అక్కడ పోలీసుల కాపలాకూడా అంతంత మాత్రంగానేఉంది. కట్టడాన్ని కూల్చడం అప్పుడు, ఇప్పుడు కూడా మన లక్ష్యంకాదు. ఈ విషయాన్ని స్వయంగా విశ్వహిందూపరిషత్ నేతలే స్పష్టంచేశారు.

"మనం వెళ్తున్నది అయోధ్యకు... లంకకు కాదు... భక్తి పారవశ్యంతో మనం వెళ్తున్నాం... ప్రతీకారోన్మాదంతో కాదు... సత్యాగ్రహం చేసేందుకు వెళ్తున్నాం... దురాగ్రహం చేసేందుకు కాదు" అని వారు మార్గదర్శనంచేశారు.

కరసేవా కార్యక్రమలక్ష్యం ఒక్కటే. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం హిందూ సమాజంలో చైతన్యం తీసుకునిరావడం. శతాబ్దాలుగా జాతి హృదయంపై కళంకంలా మండుతున్న బాబరీకట్టడాన్ని తొలగించి, దేవాలయాన్ని పునరుద్ధరించాలన్న హిందూ సమాజ దృఢ నిశ్చయాన్ని అటు ప్రభుత్వానికి, ఇటు ముస్లిం మతోన్మాదులకు, ఇతర దేవాలయ వ్యతిరేక కుహనా సెక్యులరిస్టు ముఠాలకు ఒక హెచ్చరికగా తెలియజేయడం. ఈ కరసేవాకార్యక్రమాన్ని పెద్ద పెట్టున ప్రారంభం చేయడంద్వారా హిందూసమాజంలో ఆత్మవిశ్వాసాన్ని నింపవచ్చుని, తద్వారా వారిలో సమైక్యతను సాధించి, రామమందిర నిర్మాణంలో వారిని కార్యోన్ముఖులను చేయడానికి మార్గం మరింత సుగమం అవుతుందని పరిషత్ భావించింది.

ఈ ఉద్దేశ్యంతో రూపొందించిన కార్యక్రమమే అక్టోబర్ 30వ తేదీ అయోధ్యలో జరుపదలపెట్టిన కరసేవ.

* * *

సన్నాహాలు ప్రారంభం

నిజానికి 1989వ సం. నవంబర్ 9వ తేదీన శిలాన్యాసం జరిగిన కొద్దిరోజుల తరువాత కరసేవ కూడా ప్రారంభం కావలసివుంది. అయితే క్రొత్తగా ఏర్పడిన వి.పి.సింగ్ ప్రభుత్వం కొద్ది సమయం అర్థించడంతో పరిషత్ తాత్కాలికంగా ఆ ప్రయత్నాన్ని వాయిదా వేసుకుంది. ఆ విధంగా 1990 ఫిబ్రవరిలో ప్రారంభం కావలసిన కరసేవ 4 మాసాలు వాయిదా పడింది.

ఈ నాలుగు మాసాల వ్యవధిలో వి.పి. సింగ్ ప్రభుత్వం సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితోకూడిన చర్యలేవీ తీసుకోకపోవడంతో పరిషత్ ఇక తన పథకం ప్రకారం ముందుకు సాగాలని నిర్ణయించింది.

కరసేవను ప్రారంభించడానికి తగిన ముహూర్తాన్ని, మందిర నిర్మాణంలో అనుసరించవలసిన వ్యూహాన్ని గురించి పరిషత్‌కు, హిందూ సమాజానికి మార్గదర్శనం చేసేందుకై దేశంలోని ధర్మాచార్యులంతా 1990 జూన్ 23-24 తేదీలలో హరిద్వార్‌లో సమావేశమయ్యారు. హిందూ ధర్మసారథులైన ఆ ధార్మిక నేతల ఆదేశంమేరకు 1990 అక్టోబర్ 30వ తేదీ దేవోద్ధనఏకాదశి పర్వదినాన కరసేవ ప్రారంభించాలని నిర్ణయించబడింది. 1990 ఆగస్ట్ 1న మధురలో సమావేశమైన పరిషత్ మార్గదర్శకమండలి కూడా ధర్మాచార్యసమ్మేళన ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవించింది. మందిర నిర్మాణకార్యం ప్రారంభంతేదీ, నిర్మాణ స్థలం, నిర్మాణ స్వరూపాల విషయంలో హిందూ సమాజం రాజీపడబోదని ధర్మాచార్యులు

అనాడే స్పష్టం చేశారు.

పై సమావేశాలలో జరిగిన నిర్ణయాల మేరకు కరసేవా ప్రారంభాన్ని విజయవంతం చేసేందుకు వీలుగా దేశంమొత్తంలో వినూత్నమైన రీతిలో, రకరకాల కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

సంకల్పదివస్: 1990 సెప్టెంబర్ 20వ తేదీన యావద్భారత దేశంలో హిందూ సమాజం సంకల్పదినాన్ని పాటించింది. వేలాదిస్థలాలలో లక్షలాది స్త్రీలు, పురుషులు, యువకులు, వృద్ధులు సమావేశమయ్యారు మందిర నిర్మాణ కార్యంలో తను మన ధనప్రాణాలు సమర్పిస్తామంటూ సంకల్పం స్వీకరించారు.

'శ్రీరాముని సాక్షిగ చెబుతున్నాం-ఇకమందిర మచటే నిర్మిస్తాం'

'సౌగంధ్ రామ్‌కీ ఖాతేహై హమ్ మందిర్ వహీబనాయేంగే'

- దేశమంతటా ప్రతిధ్వనించాయి ఈ రణనినాదాలు.

విజయయాత్ర: 1990 సెప్టెంబర్ 29 విజయదశమి పర్వదినం. దానవ శక్తిపై దైవీశక్తి విజయానికి సంకేతం విజయదశమి. పౌరుష పరాక్రమాల ప్రకటీకరణకు పరంపరాగత పుణ్యాదినంగా పరిగణింపబడుతూవచ్చిన ఆదినాన దేశమంతటా రామ భక్తులు విజయ యాత్రలు నిర్వహించారు. లక్షల సంఖ్యలో హిందూ సమాజం అందులో పాల్గొన్నది. సాధుసంతులు, మహంత మహాత్ములు, పీఠాధిపతులు, మఠాధిపతులు ఈ యాత్రలకు సారథ్యంవహించారు.

శ్రీరామజ్యోతి: ప్రపంచ చరిత్రలోనే అపూర్వమైనరీతిలో జాతిని ఒక సంకల్పంపై సమైక్యం చేసిన విశిష్టకార్యక్రమం శ్రీరామజ్యోతి. అయోధ్యలో శ్రీరాముని మందిరంలో వెలిగిన ఒక జ్యోతి భిన్నభిన్న దిశలలో ప్రయాణించి, దేశంలో ప్రతి ఇంటికీ చేరింది. సెప్టెంబర్ 18వ తేదీన ప్రయాణం ఆరంభించిన ఆ జ్యోతి, సరిగ్గా నెలరోజుల తరువాత అక్టోబర్ 18వ తేదీ దీపావళి పర్వదినాన దేశంలోని లక్షలాది గ్రామాలలోగల కోట్లాది హిందూగృహాలకు చేరింది. అదే జ్యోతి ప్రతి ఇంటా వందలాది దీపావళి జ్యోతులై ప్రభవించింది. రామజ్యోతుల దీపావళిని జరుపుకున్నారు హిందువులు.

ప్రతి ఇంటా రామజ్యోతి వెలిగింది.

ప్రతి హృదయంలో రామకార్యజ్యోతి వెలిగింది.

కరసేవకులు కదిలారు: దేశం మొత్తంలో గల 5లక్షల గ్రామాలనుండి ఆయా గ్రామాల ప్రతినిధులుగా రామమందిర నిర్మాణకార్యంలో ప్రత్యక్షంగా పాల్గొనేందుకై కరసేవకులు బయలుదేరారు. బయలుదేరేముందు వారు తమగ్రామంలో, తమవాడలో, తమ వీధిలో ప్రతి తల్లి, తండ్రి, సోదరుడు, సోదరి ఆశీస్సులు పొందారు. ఇంటింటా ప్రజలు రామమందిరం నిర్మాణం జరిగితీరాలన్న తమ సంకల్పశక్తిని కరసే

వకులకు ధారపోసారు. 'విజయం నిశ్చయం-వీరుడవై తిరిగిరమ్మని' ఆశీర్వదించారు. ఊరిబైటవరకు ఊరేగింపు గావచ్చి ఆ రామభక్తులను సాగనంపారు.

కరసేవకుల ప్రవాహం అన్నివైపులనుంచి అయోధ్యను ముంచెత్తసాగింది.

* * *

శ్రీ అద్వానీ రథయాత్ర: ఈ మధ్యలో దీనదయాళ్ ఉపాధ్యాయ జన్మదినమైన సెప్టెంబర్ 25వ తేదీ నుండి బిజెపి అధ్యక్షులు శ్రీ అద్వానీ రామరథయాత్ర ప్రారంభించారు. గుజరాత్‌లోని సోమనాథ్‌నుండి ప్రారంభమైన ఈ రథయాత్ర ప్రధాన లక్ష్యం రామమందిరం విషయంలో వాస్తవాలను ప్రజలకు తెలియజెప్పడం. రామమందిర నిర్మాణం ఒక జాతీయ స్వాభిమానానికి సంబంధించిన అంశమని, కేవలం ఒక మతానికి సంబంధించిన విషయంకాదని ముస్లింలతోసహా అందరికీ వివరించడం. ఈ ప్రయత్నం అపూర్వమైన విజయాన్ని సాధించింది. దారిపొడుగునా ప్రజలు కుల, మత విచక్షణలేకుండా రామరథానికి అపూర్వస్వాగతం పలికారు. రామ జన్మభూమి వాస్తవాలు తెలుసుకున్నారు. ఇనుమడించిన ఉత్సాహంతో రామకార్యంలో నిమగ్నులయ్యారు.

యుద్ధ సన్నాహాలలో ములాయం

ఒకవైపు కోట్లాది ప్రజానీకం తమ సమైక్యసంకల్పాన్ని చాటిచెపుతూ, రామ మందిర నిర్మాణానికై కరసేవకులను పంపుతూ ఉంటే, మరోవైపు ఇదే ప్రజల దయాదాక్షిణ్యాల కారణంగా అధికార పీఠాలను చేజిక్కించుకున్న నాయకులుమాత్రం శిఖండి పాత్ర వహించసాగారు. రామమందిర నిర్మాణం జరుగనివ్వమంటూ ప్రయత్నాలు ప్రారంభించారు.

ఈ ప్రయత్నంలో ప్రధాన పాత్రధారులుఇద్దరు. ఒకరు దేశ ప్రధాని శ్రీ వి.పి. సింగ్, కాగా రెండవవారు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్. పైకి కుహనా సెక్యులర్ పాటలుపాడినప్పటికీ ఇరువురిదీ ఒకటే లక్ష్యం. మైనారిటీ మతస్థులను బుజ్జగించి వారి ఓట్లు రాబట్టుకోవాలి. మెజారిటీ మతస్థులను చీల్చి పరిషత్‌ను బలహీనపరచాలి. ఆ విధంగా రామజన్మభూమి ఉద్యమాన్ని సైతం రాజకీయంచేసి, నీచమైన రాజకీయస్వార్థంతో దానిని వ్యతిరేకించడం ప్రారంభించారు.


అక్టోబర్ 30వ తేదీన కరసేవ ప్రారంభంకాకుండా చేయడంకోసం ములాయం సింగ్ తన సర్వశక్తులూ ధారపోసాడు. తన అధికారపీఠాన్నే పణంగా పెట్టాడు. దాదాపు రెండునెలలపాటు మరొక విషయం ఆలోచించకుండా, దీనికోసమే తిరిగాడు.

పరిషత్ నిర్వహిస్తున్న జనజాగరణ కార్యక్రమాలను దెబ్బతీసేందుకై రాష్ట్రంలో 2 నెలల వ్యవధిలో 46 చోట్ల మతతత్వ వ్యతిరేక ర్యాలీలు నిర్వహించాడు. ఈ

వ్యవహారంలో కమ్యూనిస్టులు, ఇతర చిల్లర పార్టీలు ములాయం కొమ్ముకాసాయి. తన ర్యాలీలకు హాజరైన జనసందోహాన్ని చూసి మైమరచిపోయాడు ములాయం. పరిషత్‌కు ప్రజాదరణ ఏమాత్రం లేదని నమ్మకానికి వచ్చేశాడు. అయితే ములాయం దారుణంగా మోసపోయినది ఈ విషయంలోనే.

మతతత్వవ్యతిరేక ర్యాలీలన్నీ ప్రభుత్వ కార్యక్రమాలే. ప్రతిర్యాలీకి ముందు వారంరోజులపాటు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం జనసమీకరణకే పనిచేసింది. కోట్లాదిరూపాయలు ఖర్చుచేశారు. అలా సేకరించిన జనం వారంతా. ములాయం తమ 'మతరక్షకుడని' భావించిన కొందరు జనంకూడా ఆయనసభలకు హాజరయ్యేవారు. 'బాబరీ మసీదుపై ఈగవాలనివ్వను' అని ఆయన అనగానే ఈ జనం పెద్దగా చప్పట్లు కొట్టేవారు. ఇదీ ఆర్యాలీల వ్యవహారం. బొంబాయిలో అయితే ఆయనకు 'మౌలానా' బిరుదుకూడా ప్రదానంచేశారు.

దిగ్బంధనంలో అయోధ్య



అయితే ములాయం నిర్లక్ష్యం వహించలేదు. పరిషత్ సంఘటనాశక్తి గురించి అతడికి తెలుసు. అందుకే పెద్దఎత్తున కట్టుదిట్టమైన రక్షణ చర్యలు ప్రారంభించాడు. ఒక్కకరసేవకుడు కూడా అయోధ్యలో ప్రవేశించడానికి వీలులేదని అతడు

స్పష్టంగా భద్రతా దళాలకు చెప్పాడు. ఆ స్థాయిలోనే ఏర్పాట్లు కూడా జరిగాయి.

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాన్ని తనసొంత జాగీరు అన్నట్లు ఒక కోటలాగా మార్చి వేశాడు ములాయం. దాదాపు 200 కంపెనీల భద్రతాదళాలు రాష్ట్రమంతటా నియమించబడ్డాయి. అంటే సుమారు 2 1/2 లక్షలమంది భద్రతాదళాళవారన్న మాట. వీరిలో యు.పి. ప్రభుత్వపోలీసులు, ప్రాంతీయసాయుధదళాలు (పి.ఎ.సి.) హోంగార్డులు, కేంద్ర రిజర్వ్‌పోలీసుబలగాలు (సి. ఆర్.పి.యఫ్.), సరిహద్దు భద్రతా దళాలు (బి.యస్‌సఫ్.), కేంద్రీయ పారిశ్రామిక భద్రతదళాలు (సి.ఐ.యస్.యఫ్.) తదితరులు ఉన్నారు. విశేషమేమిటంటే ములాయం లెక్కలప్రకారం ఎక్కువలో ఎక్కువ 2 1/2 లక్షలమంది కరసేవకులు యు.పి. లో ప్రవేశిస్తారని... అంటే ప్రతికరసేవకుడికి ఒక పోలీసులెక్కన ఏర్పాటు చేసాడన్నమాట.

అంతటితో ఆగక ఫైజాబాద్ కంటోన్మెంట్‌లోఉన్న, భారతీయ సైన్యానికి చెందిన డోగ్రా రెజిమెంట్‌ను కూడా సిద్ధంగా ఉంచాడు. డోగ్రా రెజిమెంట్ సైనికులు తమ స్థావరంలో అయోధ్య కట్టడపు నమూనాను తయారుచేసి, ట్రయిల్ ఎక్సర్‌సైజులు కూడా నిర్వహించారు.

అక్టోబర్ 18వ తేదీనుండి రాష్ట్రపు సరిహద్దులన్నీ దాదాపుగా సీలుచేసేసారు. సరిహద్దు రాష్ట్రాలలోనుండి యు.పి. లోకి ప్రవేశించే 13 ప్రధాన రహదారులను మూసివేశారు. గోరఖ్‌పూర్, వారణాసి, అలహాబాద్, కాన్పూరు, లక్నో, బారూచ్‌లనుండి అయోధ్యవైపుకు గల రైళ్ళు, బస్సులన్నింటినీ రద్దుచేసేశారు. ఇవి చాలవన్నట్లు అయోధ్య, ఫైజాబాద్‌ల చుట్టూ మరొక రక్షణ వలయాన్ని సృష్టించి, ఒక్క పురుగుకూడా అయోధ్యలో ప్రవేశించలేనంతటి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

రాష్ట్రంలో ప్రవేశించె ప్రతిరైలును, బస్సును తమకు తోచిన చోట నిలిపివేసి, గంటల తరబడి సోదాచేసేవారు. రైళ్ళనైతే అడవుల మధ్యలో, అర్ధరాత్రిపూట నిలిపివేసి సోదాచేసేవారు. ఒక్కొక్క రైలును 2, 3 సార్లు సైతం తనిఖీ చేసిన సందర్భాలు అనేకం. ఇక బస్సుల సంగతి సరేసరి. ఆగిన ప్రతి ఊరిలోనూ పోలీసులు బస్సులోకి ఎక్కేవారు. ప్రయాణికులను వేధించేవారు. ఏమాత్రం అనుమానం కలిగినా వారిపనిగోవిందా! ఈ సెక్యూరిటీ వ్యవస్థ ఎంత కట్టుదిట్టంగా ఉన్నారంటే అక్టోబరు 26వ తేదిన ప్రభుత్వ అనుమతి పత్రాలతో బయలుదేరిన విలేఖరుల మారుతీ జిప్సీవాన్‌ను లక్నోనుండి అయోధ్య చేరేలోగా 20 చోట్ల ఆపి, సోదా చేశారు.

కరసేవకులను గుర్తించేందుకు పోలీసుబలగాలు తమ తెలివితేటలన్నింటినీ ఉపయోగించాయి. వివిధ రైల్వే స్టేషన్లలో కాపలాకాసి, దిగిన కరసేవకుల బృందాలను

చుట్టుముట్టి అరెస్ట్‌చేయడం మామూలు పద్ధతి. కొన్ని చోట్ల పోలీసులే జైశ్రీరాం అని అరిచేవారు. పాపం! ఉత్సాహంతో ఉన్న కరసేవకులు వారు కూడా రామభక్తులేననుకుని ప్రతినినాదం ఇచ్చేవారు. వెంటనే రైలు ఆపి, అది అడవి అయినా, ఎడారి అయినా కరసేవకులను అక్కడే దించేసేవారు. వారి సామాన్లు నడుస్తున్నరైలు నుండి బైటకు విసిరేసేవారు. ఇదిగాక ప్రతీరైలు లోనూ ఎక్కి ప్రయాణీకుల ముఖాలు పరిశీలించేవారు. ఏమాత్రం అనుమానం కలిగినా వారి పని అఖరే! ఆంధ్రప్రాంత ఆరెస్సెస్ కార్యావాహ శ్రీ మల్లారెడ్డిగారిని కేవలం బొట్టుపెట్టుకున్న కారణంగానే రైలునుండి దించి, అరెస్ట్‌చేశారు.

ఉత్తర, తూర్పురైల్వేలకు చెందిన అనేక రైళ్ళను రద్దుచేశారు. ఒకటో, రెండో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు నడిచినా వాటిని గోరఖ్‌పూర్, లక్నోల మధ్య ఎక్కడా ఆగకుండా చేశారు.

ఇతర రాష్ట్రాలనుండి కరసేవకులు ప్రవేశించడానికి అవకాశం ఉన్న మార్గాలన్నింటినీ సీలు చేయడానికి ములాయం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నాడు. ముఖ్యంగా బీహార్‌నుండి శ్రీ అద్వానీ రథం ప్రవేశించవలసి ఉన్న దేవరియారోడ్డు, పట్నానుండి జేన్‌పూర్‌వైపు వెళ్ళేరోడ్డు, మధ్యప్రదేశ్‌నుండి చిత్రకూట్ మీదుగా బాందా వెళ్ళేరోడ్డు, మధ్యప్రదేశ్‌నుండి చంబల్‌నది మీదుగా ఇటావాలో ప్రవేశించేరోడ్డు రాజస్థాన్‌నుండి ఆగ్రాకు చేరే రెండు మార్గాలు ఈరోడ్లన్నీ భద్రతా చర్యలపేరిట సర్వనాశనం అయిపోయాయి.

రోడ్లపై 6 అడుగులలోతు గోతులు త్రవ్వారు. వాటిని నీటితో నింపారు. ఇనుపరాడ్లు పాతారు. డ్రమ్ములు అడ్డంపెట్టారు. కొన్ని రోడ్లనైతే ఏకంగా గండికొట్టారు. ఇటావా వద్ద అయితే ఒక గోడనే కట్టిపారేశారు. ఈ వికృత చర్యవెనుక ఒక ఉన్మాదం ఉంది. ఇటావా జిల్లా స్వయంగా ములాయం సొంత జిల్లా. యాదవ కులస్థులు అధికంగా ఉండే జిల్లా అది. తమ జిల్లాగుండా ఒక్క కరసేవకుడినికూడా వెళ్ళనివ్వనని ప్రతినబూనాడు ములాయం. అందుకే ఈగోడ... సొమ్ము ప్రభుత్వానిదికదా!

ఇక అరెస్టుల సంగతైతే చెప్పనవసరంలేదు. అక్టోబర్ నెల మొదటినుండి యు.పి.లో వేలాదిమంది బిజెపి, పరిషత్, సంఘ కార్యకర్తలు, నాయకుల అరెస్టులు ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 24వ తేదీకి లక్షన్నర దాటిన ఈ సంఖ్య అక్టోబర్ 29వ తేదీకి 7 1/2 లక్షలు చేరింది. వీరుగాక బీహార్‌లో లల్లూయాదవ్ ప్రభుత్వం దాదాపు 50 వేలమంది కరసేవకులను అరెస్ట్ చేసింది. అవిధంగా భారీ ఎత్తున అరెస్టులు సాగాయి.

రాష్ట్రంలో పెద్ద ఎత్తున భయభీత వాతావరణం నిర్మాణం చేయబడింది. బిజెపి,

ఆరెస్సెస్, పరిషత్ నాయకుల ఇండ్లపై దాడులు, విచక్షణారహితంగా అరెస్టుల ద్వారా పోలీసులు యు.పి. ప్రజలను భయభ్రాంతులను చేశారు. అక్టోబర్ 30 దగ్గరౌతున్న కొద్దీ ఈ దమనకాండ మరింత పెరగసాగింది.

* * *

ఉన్మాదపు పరాకాష్ట

తాను ఎన్ని భద్రతా చర్యలు తీసుకుంటున్నా కరసేవకులు పెద్ద సంఖ్యలో అయోధ్యవైపు సాగుతున్నారని తెలిసిన ములాయం దాదాపు ఉన్మాదిగా మారాడు. ఉన్మాదంలో అనేక వికృత చేష్టలకు పాల్పడసాగాడు.

అయోధ్య పట్టణాన్నంతటినీ సీల్ చేయించాడు. ప్రతిరోడ్డుమీద, పక్కల బారికేడ్లు నిర్మించారు. రామజన్మభూమి కట్టడం వైపుకు దారితీసే మార్గాలపై ఒక దాని తరువాత ఒకటిగా అసంఖ్యాక ఇనుప బారియర్లు ఏర్పాటుచేశారు. మందిరం చుట్టు ప్రక్కల అంతా మెటల్ డిటెక్టర్లు ఏర్పాట్లు చేశారు. నగరంలో ముఖ్యమైన ప్రదేశాలన్నింటిలో క్లోజ్‌డ్ సర్క్యూట్ టెలివిజన్లు ఏర్పాటుచేశారు. ప్రతికదలికను వాటిలో గమనించసాగారు. ఆ టి.వి.ల తెరలపై కనిపించే ప్రతి చిన్నదృశ్యం అనేక వైర్‌లెస్ సెట్లద్వారా ఎప్పటికప్పుడు రాష్ట్రంలోని లక్నో, కాన్పూరు, అలహాబాద్‌లాంటి ముఖ్య నగరాలకు తెలియజేస్తూండేవారు.

అక్టోబర్ 26వ తేదీ నుండి అయోధ్య, ఫైజాబాద్‌లలో నిరవధిక కర్ఫ్యూ విధించారు. 27న చౌదఃకోసీ పరిక్రమ ప్రారంభం కావలసివుంది. అయితే పోలీసులు గ్రామాలలో తిరిగి, మైకులలో పరిక్రమ జరగదని ప్రకటించివచ్చారు. బ్రిటిష్‌వారుకూడా గతంలో ఇలా పరిక్రమనెన్నడూ నిరోధించలేదు. ఆ ఘనత ములాయంకే దక్కింది.

చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కరసేవకులకు సహాయం చేస్తారేమోననే అనుమానంతో వారికి కేవలం వారంరోజులకు సరిపడ రేషన్ మాత్రమే ఇవ్వసాగారు. ఇళ్ళలో ఎక్కువగా నిలువ ఉంచుకున్న బియ్యం, గోధుమలు అధికారులు పట్టుకుపోయిన సందర్భాలు కూడా వున్నాయి.

రామజన్మభూమి స్థలంలో భారీ సంఖ్యలో నియమించిన పోలీసులను కూడా రోజూ మార్చేవారు. ఏ పోలీసు దళం కూడా రెండవసారి అక్కడ నియమింపబడకుండా ఉండే విధంగా సైతం జాగ్రత్తపడ్డారు.

రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్‌లకు కృత్రిక కొరతను సృష్టించారు. ప్రైవేటు వాహనాలు కూడా నడవకుండా చేసేందుకు ములాయం ఈ దుశ్చర్యకు దిగాడు.

అయోధ్య పట్టణ మంతటా ఎక్కడచూసినా తెల్లటి పెద్ద పెద్ద జెండాలే

దర్శనమిచ్చాయి. 'సావధాన్! ఆగే బఢేంగేతో గోలీ మార్‌దీ జాయేగీ' - (ఆగండి! ముందుకు అడుగువేస్తే తూటా మీ గుండెల్లోంచి దూసుకుపోతుంది) అనే హెచ్చరికలు ఆ జెండాలపై ఎఱ్ఱరంగుతో వ్రాయబడిఉన్నాయి. అలాంటి దాదాపు 1500 జెండాలను స్థానికంగా ఉన్న ఒకటైలర్ వద్ద తయారుచేయించినట్లు తెలిసింది.

ఇక గతంలో శిలాన్యాస్ జరిగిన స్థలంలోగల షెడ్డును తొలగించివేయడంలో ఈ ఉన్మాదం పరాకాష్టకు చేరుకుంది. కేవలం తననెవరూ ఆపలేరనే అహంకారంతో కళ్ళు మూసుకుపోయిన ములాయం పవిత్ర శిలాన్యాస స్థలంలో కట్టడాన్ని తొలగింపజేసే రెచ్చగొట్టే చర్యకు దిగాడు.

ఆ సమయంలో ఒక ఆసక్తికరమైన సంఘటన జరిగింది. ఆ రోజు సి.ఆర్.పి. ఎఫ్. జవాన్లు అక్కడ కాపలా ఉన్నారు. ఇంతలో కొందరు బి.ఎస్.ఎఫ్. జవాన్లు ములాయం ఆదేశంతో అక్కడికి వచ్చి, ఆ షెడ్డును తొలగించబోయారు. దానికి అడ్డు చెప్పబోయిన ఒక వృద్ధ పూజారిపై వారు దౌర్జన్యం చేయబోయారు. దాంతో సి.ఆర్.పి. జవాన్లకు ఆగ్రహం కలిగింది. వారు బి.ఎస్.ఎఫ్. జవాన్లతో ఘర్షణకు దిగారు. ఇంతలో స్వయంగా ములాయం అక్కడకు చేరుకున్నాడు. తానే స్వయంగా షెడ్డును తొలగిస్తానంటూ ములాయం సి.ఆర్.పి.ని బెదిరించాడు. వెంటనే అక్కడే ఉన్న సి.ఆర్.పి. కల్నల్ తన రివాల్వర్‌ను బైటకుతీసాడు.

"నేను యథాస్థితి (స్టేటస్‌కో) ని కొనసాగించడానికి ఇక్కడ ఉన్నాను. దానిని భంగపరచడానికి కరసేవకులు వచ్చినా, ముఖ్యమంత్రి వచ్చినా కాల్చిపారేస్తాను." అని గట్టిగా అతడు తిరగబడడంతో ములాయం రుసరుసలాడుతూ వెళ్ళిపోయాడు. అయితే మరునాడు అక్కడ బి.ఎస్.ఎఫ్ జవాన్లను నియమించి, వారి ద్వారా ఆ కట్టడాన్ని తొలగింపజేసాడు.

ఢిల్లీనుండి వచ్చిన దూరదర్శన్ బృందానికి పరిక్రమ జరుగుతున్నట్లు చూపడం కోసం హోంగార్డులను మామూలు దుస్తులలో పరిక్రమ మార్గంలోను, దేవాలయం లోపల నిలబెట్టాడు. సమస్త భారత ప్రజానీకాన్ని మోసం చేయబోయిన ఘనుడు ములాయం.

పత్రికలు తన దురాగతాలను బైటపెడుతున్నాయన్న అక్కసుతో వాటిపై విరుచుకు పడ్డాడు. ఆజ్, స్వతంత్రభారత్, దైనిక జాగరణ్ మొదలైన పత్రికల ప్రతులను పోలీసులు స్వాధీనం చేసేసుకున్నారు. అయోధ్య, ఫైజాబాద్‌లలో అయితే అసలు ఏ వార్తాపత్రికను రానివ్వలేదు. 'ఆజ్' ఎడిటర్‌ను జైల్లోకుక్కారు.

ఇలా రాష్ట్రమంతటా ఎమర్జెన్సీని మించిన స్థాయిలో ఉన్మాద దమనకాండ సాగింది. దాంతో ఇక తనకు ఎదురులేదని భావించాడు ములాయం.

'నేను చక్రవ్యూహాన్ని పన్నాను' అని ఆడంబరంగా ప్రకటించుకున్నాడు. 'మా దగ్గర చాలామంది అర్జునులు ఉన్నారు.' ఠకీమని వచ్చింది పరిషత్‌నుండి చెంపదెబ్బ సమాధానం.

దాంతో ములాయంకి ఉక్రోషం వచ్చింది.

'ఆ మసీదుపై చేయివేసే సాహసం ఎవరైనా చేస్తే వారి కళ్ళు పీకేస్తాను. వారి చేతులు నరికేస్తాను.'

- ఈ మాటలు అన్నది ఎవరో రోడ్‌సైడ్ రోమియోనో, కిరాయి గూండానో కాదండి. స్వయంగా శాంతిభద్రతలు కాపాడవలసిన, ప్రజలను పరిపాలించవలసిన ఒక ముఖ్యమంత్రి అన్నమాటలివి.

మతి తప్పిన ములాయం చెవాకులివి.

* * *

వి.పి. సింగ్ పిల్లిమొగ్గలు

ఒక ప్రక్క రాష్ట్రంలో ములాయం కుప్పిగంతులు వేస్తూండగా, మరొకప్రక్క ఢిల్లీలో వి.పి. సింగ్ పిల్లిమొగ్గలు ప్రారంభించాడు. గంటకో నిర్ణయం చేస్తూ గందరగోళం సృష్టించాడు. ఆర్డినెన్సు, బుఖారీ కన్నెర్ర జేయడంతో ఉపసంహరణ, ధర్మాచార్యుల సమావేశం, షబనా ఆజ్మీ, రాజ్‌బబ్బర్ తదితర 'మేధావుల' సమావేశం, ఇంతలో ముఖ్యమంత్రుల మీటింగ్, అందులో సామరస్యపూర్వకంగా అయోధ్య వివాదం పరిష్కారానికి ఒక కమిటీ - మళ్ళీ చీకటిపడగానే ఏమైందో ఏమో! అనర్గళంగా టి.విలో అరగంట ప్రసంగం - అద్వానీ అరెస్టు...

ఇలా సమస్యపరిష్కారం కాక, రెచ్చగొట్టడమే లక్ష్యంగా వి.పి. సింగ్ - ములాయంసింగ్‌లు పోటీపడి వ్యవహరించారు.

రణరంగ మైన యు.పి.

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం యుద్ధరంగంగా మారింది. ములాయం తన దమన చక్రాన్ని మరింత వేగంగా త్రిప్పుతున్నకొద్దీ రాష్ట్రంలోనూ, బయటా కూడా హిందువులలో పట్టుదల పెరగసాగింది. సంకల్పం బలపడసాగింది.రాజశక్తిని ఢీకొని, అమీతుమీ తేల్చుకునేందుకు రామభక్తి సిద్ధమైంది. రాష్ట్ర మంతటా పోలీసుబలగాలకు, కరసేవకుల బృందాలకు మధ్య ప్రత్యక్షపోరాటం ప్రారంభమైంది. అసంఖ్యాకంగా అరెస్టులు ప్రారంభం అయ్యాయి.

రాష్ట్రంలో 2 వేలకు పైగా పాఠశాలలు, కళాశాలలు, సత్రములు, మునిసిపాలిటీ భవనాలు, ఆఖరికి కూరగాయల మార్కెట్లు సైతం తాత్కాలిక జైళ్ళుగా

ఏర్పాటుచేశారు. నిషేధ ప్రదేశాల్లో [illegible] దిగిన. ఇతర రాష్ట్రాలకు చెందిన కరసేవకులను నిర్బంధించి, వారిని బస్సు బస్సులుగా వేరు చేసి, రాష్ట్ర రవాణాసంస్థ బస్సుల్లో వేరు వేరు క్యాంపులకు తరలించసాగారు.

అప్పటికే రాష్ట్రంలో వి.హెచ్.పి., బజరంగ్‌దళ్, ఆర్.ఎస్.ఎస్., ఇతర హిందూ సంస్థలు పెద్ద ఎత్తున ప్రభుత్వమునకు వ్యతిరేకంగా ఉద్యమం లేవదీశాయి. రోజుల తరబడి కార్యకర్తలు పెద్దసంఖ్యలో అరెస్ట్ అవుతూనే ఉన్నారు. జైళ్లు నింపుతూనే ఉన్నారు. ఇంకా ఇంకా క్రొత్తవారు ఉద్యమంలో వచ్చి చేరుతూనే ఉన్నారు.

అలా రాష్ట్రంలోపల, బైట తమ ఊహలకు, అంచనాలకు మించి వెల్లువలా వచ్చి పడుతున్న ఈ కరసేవకులను ఎలా నిరోధించాలో, ఎక్కడ నిర్బంధించాలో అర్థంకాక ఒకవైపు.., ఎట్టి పరిస్థితులలోను అయోధ్య చేరితీరాలన్న కరసేవకుల దృఢసంకల్పాన్ని ఎదుర్కోవడం ఎలాగో అర్థం కాక మరోవైపు... ములాయం పాలనా యంత్రాంగం ముప్పు తిప్పలు పడసాగింది.

ఒక రకంగా పోలీసులు, కరసేవకుల మధ్య దాగుడుమూతలు ప్రారంభమయ్యాయి. రకరకాల పద్ధతులలో కరసేవకులు జైళ్ళను, అరెస్టులను తప్పించుకునిపోసాగారు. కొందరు బస్సులను దారిలో ఆపి లఘుశంక పేరిట క్రిందకు దిగేవారు. వెంటనే చీకట్లో గాలితీసేసి పొలాలకడ్డం పడి పరిగెత్తేవారు. కొందరు తాత్కాలిక జైళ్ళ గోడలు దూకి, కొందరు పోలీసుల కళ్ళుగప్పి తప్పించుకుని అయోధ్యవైపు సాగిపోయేవారు. కరసేవకుల ఉపాయాలను కనిపెట్టి, వారిని నిరోధించడం పోలీసులకు అసాధ్యంగా మారింది. రాష్ట్రంలో ప్రతిచోటా 'చేతినిండా' పనిదొరకడంతో ఎక్కడికీ అదనంగా పోలీసుబలగాలను పంపించడానికి కూడా, ఎవరూ మిగలలేదు. అందుకే 30 వతేదీ దగ్గరపడుతున్న కొద్దీ పోలీసుల అరెస్టు రిపోర్టులు చాలావరకు: 'ఇంతమందిని అరెస్ట్ చేసాం. ఇంతమంది తప్పించుకుని పోయారు.' అనే ఉండేవి.

పోలీసులకు, కరసేవకులకు మధ్య ప్రత్యక్షయుద్ధాలు కూడా ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా సూహాన్ వద్ద 24వ తేదీన జ్యోతిష పీఠం శంకరాచార్యులను పోలీసులు నిర్బంధించిన సమయంలో వారివెంట తరలివచ్చిన 40వేలమందికరసేవకులను నిరోధించడం పోలీసులకు అలవిగాని పని అయింది. వారంతా అక్కడే బ్రిడ్జిపై బైఠాయించారు. ముందు పెద్దసంఖ్యలో మహిళలు కూర్చుని ఉన్నారు. వారిని చెదరగొట్టడానికి కాల్పులు జరుపమని జిల్లా యంత్రాంగం సి.ఆర్.పి., బి.ఎస్.ఎఫ్.లను కోరింది. కానీ వారందుకు తిరస్కరించి తమ బస్సులలోకే వెళ్ళి కూర్చున్నారు. దాంతో గత్యంతరంలేక యు.పి. పోలీసులే లాఠీ చార్జి సాగించారు. అనేక మంది మహిళలు గాయపడి ఆసుపత్రుల పాలయ్యారు.

చివరి మూడు రోజులు ఈదృష్ట్యా అతి కీలకమైనవి. ఆమూడురోజులలో

ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్‌లనుండి వెల్లువలా కరసేవకులు యు.పి.పై విరుచుకుపడ్డారు. ఆ ఒత్తిడిని తట్టుకోలేక యు.పి. ప్రభుత్వం ఉక్కిరి బిక్కిరైపోయింది.

27వ తేదీ నుండి ప్రభుత్వంపై ఒత్తిడి విపరీతంగా పెరిగింది. ఆరోజు పరిషత్ ప్రముఖులు శ్రీ విష్ణుహరి దాల్మియా(ప్రపంచాధ్యక్షులు), శ్రీ బదరీ ప్రసాద్ తోణవాల్ (ఉపాధ్యక్షులు), శ్రీ జి. పుల్లారెడ్డి(కోశాధికారి), అమెరికా పరిషత్ కార్యదర్శి శ్రీమతి అంజలీపాండేలను లక్నో విమానాశ్రయంలో దిగీ దిగగానే ప్రభుత్వం అరెస్ట్ చేసింది. వారితోబాటు ఆరెస్సెస్‌నాయకులు వసంతరావు ఓక్ బిజెపి ఎమ్.పి. జస్టిస్ గుమన్‌మల్ లోధాలు కూడా అరెస్టయ్యారు. బిజెపి ఢిల్లీ శాఖాధ్యక్షులు, ఎమ్.పి. శ్రీమదన్‌లాల్ ఖురానాను యు.పి. ఢిల్లీ సరిహద్దులో ఘజియాబాద్ వద్ద, వేలాదిమంది కరసేవకులతో బాటు అరెస్టు చేసారు. వారిని, నిర్బంధించేందుకు ఘజియాబాద్, షహీదాబాద్, సహరాన్‌పూర్, ఆఖరికి దేవబంద్‌లలో కూడా ఖాళీ లేకపోవడంతో వారిని రాత్రికి బస్సులలోనే వదిలివేసారు. ఇందుకు నిరసన తెలియజేస్తూ శ్రీ ఖురానా మరునాటి నుండి నిరాహారదీక్ష ప్రారంభించారు.

అదేరోజున బీహార్ లో ప్రభుత్వం కరసేవకులపై విరుచుకు పడింది. పార్లమెంటు సభ్యుడు సుశీల్‌మోడి, యువనేత అశ్వనీకుమార్ జైబేల నాయకత్వంలో అయోధ్యకు బయలుదేరిన 15 వేల మంది కరసేవకులపై బీహార్ పోలీసులు తీవ్రంగా లాఠీ చార్జి చేసారు. సుశీల్ మోడీ, అశ్వనీ కుమార్‌లను రైఫిల్ మడమలతో తీవ్రంగా కొట్టారు. చివరికి అందరినీ నిర్బంధించారు. అయినప్పటికీ బీహార్‌లోని హజారీబాగ్, ససారం తదితర ప్రాంతాల గుండా దాదాపు 35 వేలమంది కరసేవకులు యు.పి.లో ప్రవేశించారు.

28వ తేదిన మధ్యప్రదేశ్‌లో చిత్రకూట్ వద్ద బిజెపి అఖిలభారత ఉపాధ్యక్షురాలు, పరిషత్‌నేత రాజమాత విజయరాజెసింధియా నాయకత్వంలో దాదాపు 50వేలమంది కరసేవకులు యు.పి.లో ప్రవేశించారు. ఆమెవెంట ఆమెకుమార్తె, బిజెపి ఎమ్.పి. శ్రీమతి వసుంధరారాజె, మరొక ప్రముఖ బిజెపి ఎమ్.పి. సుశ్రీ ఉమాభారతి మరో 10 మంది ఎమ్.పిలు కూడా ఉన్నారు. యు.పిలోని బందాకు 8కి.మీ. దూరంలో రామ్‌ఘాట్ వద్ద రాజమాతను అరెస్ట్ చేశారు. మ.2-45ని. లకు అరెస్ట్ చేసిన ఆమెను వసుంధరారాజె, ఉమాభారతిలను హెలికాప్టర్ లో మీర్జాపూర్ జిల్లాలో రేణుకూట్ వద్దగల హిండాల్‌కో వసతి గృహానికి తరలించారు. ఇక మిగిలిన 50వేలమంది కరసేవకులను అరెస్ట్ చేసేసరికి పోలీసుల తలప్రాణం తోకకు వచ్చింది. మరునాటి సాయంత్రం వరకు అరెస్టులు నడుస్తూనే ఉన్నాయి.

దాదాపు 300ట్రక్కులలో వారిని తాత్కాలిక జైళ్ళకు తరలించారు. బందాలో వెంటనే స్వచ్ఛందంగా బంద్ జరిగింది.

రెండవవైపు ములాయంకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇటావా వద్ద చంబల్ వంతెనపై పోలీసులకు, కరసేవకులకు మధ్య భీషణ పోరాటం జరిగింది. ములాయం కట్టించిన 12 అడుగుల గోడను కరసేవకులు ధ్వంసం చేసారు. నాలుగు గంటల పాటు సాయుధులైన పోలీసులకు, నిరాయుధులైన 20వేలమంది కరసేవకులకు మధ్య జరిగిన పోరాటంలో 5గురు కరసేవకులు మరణించారు. వందలసంఖ్యలో గాయపడ్డారు. పోలీసులు 10వేల మందిని అరెస్ట్ చేయగలిగారు. మిగిలినవారు పోలీసులను ఛేదించుకుని ఇటావాలో ప్రవేశించారు. ఆశ్చర్యం! ఏయాదవులైతే తాను గీసిన లక్ష్మణరేఖను దాటరని ములాయం భ్రమించాడో వారే కరసేవకులకు స్వాగతం పలికారు. భద్రంగా వారిని అయోధ్యవైపుకు పంపించారు.

శ్రీ వాజ్‌పాయ్ అరెస్ట్: బిజెపి నేత శ్రీ వాజ్‌పాయ్ 29వ తేదీ ఉదయం తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీకి చేరుకుని, అక్కడినుండి ఉదయం 8.30గం. విమానంలో కరసేవకై లక్నోకు బయలుదేరవలసి ఉంది. అయితే కేంద్రం, యు.పి. ప్రభుత్వాలు, రైల్వే, పౌరవిమానయాన శాఖల అధికారులు కుమ్మక్కై వారిని నిరోధించేందుకు కుట్ర పన్నారు. తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌ను మధ్యప్రదేశ్‌లో బినా వద్ద 28వతేదీ అర్ధరాత్రి నిలిపివేశారు. కుట్రను గ్రహించిన శ్రీ వాజ్‌పాయ్ కారులో భోపాల్ చేరి, ఉదయాన్నే విమానంలో ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీలో ఉదయం లక్నో వెళ్ళే విమానంలో ఖాళీలేదని 'వంక' చెప్పి వారికి టిక్కెట్టు ఇవ్వలేదు. చివరికి సాయంత్రం విమానంలో బలవంతంగా టికెట్ సంపాందించవలసి వచ్చింది.

IC 435 విమానంలో రా.9.30గం.లకు శ్రీ వాజ్‌పాయ్, శ్రీ కేధార్‌నాథ్ సహానీలు, లక్నోలో దిగగానే విమానం మెట్ల దగ్గరే వారికోసం ఒక తెల్ల అంబాసిడర్ 'ప్రభుత్వవాహనం ' సిద్ధంగా ఉంది. ఇరువురిని సహరాన్‌పూర్‌జిల్లాలోని సర్‌సావన్ ప్రభుత్వ అతిథిగృహానికి తరలించారు. నిజానికి మధ్యాహ్నం శ్రీ వాజ్‌పాయ్ రాగానే సురక్షితంగా వారిని తప్పించడానికి 5వేలమంది శివసైనికులు, వెయ్యిమంది విద్యార్థులు సిద్ధంగా ఉన్నారు. అయితే శ్రీవాజ్‌పాయ్ రాత్రికి రావడంతో వారి పథకం ఫలించలేదు.

ఇంకా రాష్ట్రం మొత్తంలో వేల సంఖ్యలో అమూడురోజులలో కరసేవకులు పోలీసులపై విరుచుకుపడ్డారు. అరెస్టయినవారు కాగా, తప్పించుకున్నవారు తప్పించుకుని అయోధ్యవైపు కాలినడకన బయలు దేరారు. అనేక కుగ్రామాల గుండా 200మైళ్ళు నడచి అయోధ్య చుట్టు ప్రక్కల గ్రామాలకు రహస్యంగా చేరుకున్నారు

వేలాది కరసేవకులు.

ప్రభుత్వానికి కూడా సమాచారం తెలిసింది. అనేక గ్రామాలపై పోలీసులు దాడి చేసారు. బస్తీ జిల్లాలో ఒక గ్రామంపై దాడిచేసి గ్రామప్రధాన్‌ను అరెస్ట్ చేయబోగా ప్రజలు ఎదురుతిరిగారు దాంతో పోలీసులు జరిపిన కాల్పులలో ముగ్గురు గ్రామస్తులు మరణించారు.

ఇలా గ్రామస్తుల సహకారంతో వేల సంఖ్యలో అయోధ్యకు కరసేవకులు చేరుకున్నారు. అక్టోబర్ 30న జరిగే అంతిమ శక్తి ప్రదర్శనకోసం వారు ఆతృతగా ఎదురు చూడసాగారు.

29వ తేదీన హఠాత్తుగా 2వేల మంది కరసేవకులు కర్ఫ్యూను ధిక్కరించి అయోధ్యలో ప్రవేశించేసరికి ప్రభుత్వం ఉలిక్కి పడింది. ఎక్కడినుండి వచ్చారు వీరంతా? రేపటికి ఇంకెంతమంది తమపై దాడి చేయనున్నారో?

అయోమయంలో మునిగి పోయారు భద్రతాధికారులు. కరసేవకులు తొలి విజయం సాధించారు.

అయోధ్యలో వారు ప్రవేశించారు.

మహా విస్ఫోటానికి సరికొద్ది గంటలే సమయం మిగిలి ఉంది. అయోధ్య పట్టణ మంతా శ్మశాన నిశ్శబ్దం.. అందరిలోనూ ఒకటే గుబులు.. రేపటిరోజు ఏమౌతుందో? .. పోలీసు ప్రభుత్వ అధికారులు అయోమయంగా ఉన్నారు. ఆరోజు (29వ తేదీ) ఉదయం 2వేలమంది కరసేవకులు అయోధ్యలో అరెస్ట్ కావడంతో వారికి మతి పోయింది. ఇంత కట్టుదిట్టమైన రక్షణ వలయాలను ఛేదించుకుని వారెలా రాగలిగారన్నది అంతుపట్టకుండా ఉంది. చివరికి ఒక నిశ్చయానికి వచ్చారు. 'ఆరాత్రికి అయోధ్యలోని 6,500 దేవాలయాలలో ఉన్న పూజారులను, భక్తులను, నిర్బంధించాలి. ఏమో! రేపువారే కరసేవకు బయలుదేరినా బయలు దేరవచ్చు. అదీగాక పరిషత్‌నేత శ్రీ అశోక్ సింఘల్ పోలీసులు, గూఢచారుల కళ్ళుకప్పి అయోధ్యలో ప్రవేశించినట్లు వర్తమానం వచ్చింది. ఆయన ఈ సందుల్లో ఎక్కడో ఒక చోట ఉండి ఉంటాడు.'

29 సాయంత్రం నుండి ఈ 'ఆపరేషన్ అశోక్ సింఘల్ ' ప్రారంభమైంది. మహంత్ నృత్యగోపాలదాస్‌జీ నివాసమైన మణిరాం ఛావనీపై దాడిచేశారు. మహంత్ అరెస్ట్‌కు సిద్ధపడ్డారు. అయితే అక్కడ ఉన్న సాధువులు, కరసేవకులు వారిపై తిరగబడ్డారు. దాంతో పోలీసులు తాత్కాలికంగా వెనుకకు తగ్గారు. రాత్రికి తిరిగి మరింత బలగంతో వచ్చి, లోపల ఉన్న సాధువులను, భక్తులను, కరసేవకులను, ఆఖరికి వంట వారిని సైతం వదలకుండా కొట్టారు. దొరికినంతమందిని అరెస్ట్ చేసి తీసుకుని వెళ్ళారు.



విజయరాజె సింధియాకు 'స్వాగతం' పలుకుతున్న యు.పి. పోలీసులు. - చిత్రకూట్ వద్ద ఆమెను అరెస్ట్ చేశారు.

దృఢసంకల్పంతో బైఠాయించిన సాధువు -





కరసేవకులపై పోలీసుల దౌర్జన్యం





కార్తీక పౌర్ణిమనాడు (నవం.2) ఖాకీల కసాయితనానికి ఇదే సాక్ష్యం.



'వృద్ధాప్యం వయస్సుకుగానీ మనస్సుకుకాదు' - కరసేవకులను నడిపించిన వయోవృద్ధ సన్యాసి మహంత్ నృత్యగో పాలదాస్




'ప్రజా ప్రతినిధులపై పోలీసుల క్రౌర్యం-లాఠీ దెబ్బలు తింటున్న బీహార్ ఎం.పి. సుశీల్ మోడీ '




న్యాయమేలేని రాజ్యంలో న్యాయవాదుల మెందుకు?' - కరసేవకులపై వమనకాండకు న్యాయవాదుల నిరసన ▶





'మందిర్ వహీఁబనాయేంగే' - అయోధ్యలో అశేష కరసేవా వాహిని




అయోధ్యలో అమానుషం - పోలీసుల ప్రతాపం



వాంఛశక్తి వనారా




అరెస్టయిన అగ్రనాయకులు
(శ్రీ) విష్ణుహరిదాల్మియా, బద్రీ ప్రసాద్ తోష్నీవాల్, జి. పుల్లారెడ్డి



'అగేబఢో కార్ సేవకోం!
హమ్ తుమ్హారే సాథ్ హై'.



'రామలలా హమ్ ఆయేహై' - దేవాలయ ప్రాంగణంలో కరసేవకులు




శ్మీర్‌ను రక్షించడానికి కాదు...! కరసేవకులను 'భక్షించడానికి'

పట్టణంలో ఇంకా అనేక చోట్ల ఇదే దమనకాండ నడిచింది. ఇంత చేసినా వారు అమాయకులను పట్టుకోగలిగారే తప్ప అశోక సింఘల్ వారి చేతికి చిక్కలేదు. ఒక పక్క పోలీసులు ఈ సాధువులను అరెస్ట్ చేసే పనిలో మునిగిఉండగా, ఆ రాత్రిలో వేలాది కరసేవకులు రహస్యంగా అయోధ్యలోకి చుట్టుప్రక్కల గ్రామాలనుండి చొరబడటం ప్రారంభించారు. వారంతా మణిరాం ఛావని, [illegible] వద్దకు చేరుకోగలిగారు. 294.57

3=00 అయోధ్యలో ఆరోజు RAM

అయోధ్య సంఘటనలు



అక్టోబర్ 30 ... డి'డే' .. నిర్ణయాత్మక దినం వచ్చేసింది..

అంతిమ పోరాటం ఆరంభమైంది......

కరసేవకులకు, భద్రతాదళాలకు మధ్య మొదటి పోరాటం 30వతేదీ ఉదయం 3గం.లకు సరయూ వంతెన వద్ద ప్రారంభమైంది. ఆవలివైపున ఉన్న గోండా జిల్లానుండి వేలసంఖ్యలో కరసేవకులు అయోధ్యలో ప్రవేశించడానికి వంతెన వద్దకు చేరుకోసాగారు. ఉదయం 6గం.లు అయ్యేసరికి 30వేలమంది కరసేవకులు అక్కడికి చేరుకున్నారు. ఎట్టి పరిస్థితులలోను నిర్ణీత ముహూర్తానికి అయోధ్యలో ప్రవే

శించాలన్న కృతసంకల్పంతో ఉన్న కరసేవకులు ముందుకు చొచ్చుకునిరాసాగారు. వారిని నిలువరించడం పోలీసులకు అసాధ్యంగా మారింది. ఉన్న కొద్ది వాహనాలలో కొందరిని అరెస్ట్ చేసి పంపించారు. అయితే అంతకు రెట్టింపు జనం మళ్ళీ కొత్తగా వచ్చి చేరారు. చివరికి లాఠీచార్జీ మొదలైంది. అయినా కరసేవకులు ముందుకు రావడంతో పోలీసులు కాల్పులు సాగించారు. ఈ హడావుడిలో అనేకులు వంతెనపైనుండి సరయూనదిలో దూకారు. వారిలో కొందరు మహిళలు కూడా ఉన్నారు. క్రింద పడవలలో ఉన్న పోలీసులు దొరికిన వారిని ఆనీటిలోనే మళ్ళీ కొట్టారు. దాంతో అనేకులు మునిగిపోగా, కొందరు ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకో గలిగారు. మొత్తం మీద మూడుగంటలపాటు భీకర సంగ్రామం అక్కడ నడిచింది. కరసేవకులను నిలవరించడం కోసం పోలీసులు సాగించిన మారణహోమంలో ఎందరు మరణించారో లెక్క తేలడం కష్టం. ఎందుకంటే రోజూ సరయూనదిలో శవాలు దొరుకుతూనే ఉన్నాయి.

సరయూవంతెనపై ఒక పక్క ఇలా భీషణ పోరాటం నడుస్తుండగానే రెండవ ప్రక్క అయోధ్యలో అద్భుత దృశ్యాలు సాక్షాత్కరించసాగాయి. అంతకు కొద్దిగంటల ముందు వరకు కర్ఫ్యూతో నిర్మానుష్యంగా ఉన్న రోడ్లన్నీ ఒక్కసారి నేల ఈనినట్లు జనంతో నిండిపోయాయి. బైటి నుండి వచ్చిన కరసేవకులతోబాటు వేల సంఖ్యలో స్థానికులు కూడా రోడ్లపైకి వచ్చారు.

ఇంతలో వార్త వచ్చింది.. శ్రీ అశోక్ సింఘల్ మణిరాం చావనీ వద్ద ఉన్నారని.. కరసేవకుల నుద్దేశించి ప్రసంగిస్తున్నారని... సంభ్రమాశ్చర్యాలలో ఆవైపు పరిగెత్తారు కరసేవకులు.

సమయం సుమారు ఉ. 8.30 గం.లు అయింది. మణిరాంచావనీ వద్ద సుమారు 20 వేలమంది కరసేవకులు చేరి ఉన్నారు. దేశం మొత్తం నుండి వచ్చిన కరసేవకులు వారిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన మాజీ ఎమ్మెల్యే నరేంద్ర నాయకత్వంలో పెద్ద సంఖ్యలో దక్షిణాదినుండి కరసేవకులు అక్కడకు చేరుకున్నారు. అంతకుముందే వారు ఆలయంలో ప్రవేశించడానికని పోలీసులతో ఘర్షణ పడి, లాఠీదెబ్బలుతిని అక్కడకు చేరుకున్నారు. వచ్చినవారిలో ప్రతిఒక్కరూ కనీసం 100 కి.మీ.ల దూరం కాలినడకన ప్రయాణించిన వారే. అనేకులు ఏకబిగిన 34 గంటలు ఆగకుండా నడిచారుగూడా. అయినా అలుపు, సొలుపు లేదు. తీవ్రమైన భక్తి పారవశ్యంతో నిర్ణీత ముహూర్తానికి మందిరంలో ప్రవేశించి కరసేవ ప్రారంభించాలని వారు తహతహలాడుతున్నారు.

అవిశాల జన వాహిని మధ్యలో శ్రీ అశోక్‌సింఘల్, మరొక పరిషత్‌నేత, మాజీ ఉత్తరప్రదేశ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ శిరీష్ చంద్ర దీక్షిత్,

సంత్ వామదేవ్ జీ మహరాజ్‌లు ఉన్నారు. వీరిని అరెస్ట్ చేయాలని అంతకుముందు 10రోజులుగా ప్రభుత్వం విఫలప్రయత్నం చేసింది.

పోలీసు ఉన్నతాధికారులు శ్రీసింఘల్ వద్దకు పరిగెత్తి వచ్చారు. కరసేవకులను అక్కడి నుండి తొలగిపోవలసిందిగా కోరమని ఆయనను అభ్యర్థించారు. అయితే శ్రీసింఘల్ అందుకు నిరాకరించారు.

"మేం పూజ చేసుకునేందుకు వచ్చాం. అది మాహక్కు. మీరు మమ్మల్ని మందిరంలోకి వెళ్ళేందుకు అనుమతించండి. ఆతరువాత మాఅంతట మేమే తొల గిపోతాం" - అని సమాధానం ఇచ్చారు వారు.

కరసేవ ప్రారంభానికి పరిషత్ ఉ. 9-44నుండి 11-44ని.ల మధ్య ముహూర్తాన్ని నిర్ణయించింది. ఆసమయం సమీపిస్తూండడంతో శ్రీసింఘల్ నాయకత్వంలో కరసేవకులు 'జై శ్రీరామ్' అని పెద్దగా నినదిస్తూ జన్మస్థాన్ వైపు కదిలారు. పోలీసులు ఒక్క ఉదుటున వారిపై విరుచుకు పడ్డారు. లాఠీఛార్జి మొదలైంది. శ్రీ అశోక్ సింఘల్ తలపై లాఠీ దెబ్బ పడడంతో రక్తం ధారకట్టింది. అయినా ఆయన ముందుకు సాగుతూనే ఉండడంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి, ఫైజాబాద్ ఆసుపత్రికి తరలించారు.

శ్రీ సింఘల్ రక్తం చిందడం చూసిన కరసేవకుల ఆవేశానికి అంతులేకుండా పోయింది. వారు లాఠీదెబ్బలను సైతం లెక్కచేయక ముందుకు ఉరికారు. మణి రాంచావనీ నుండి హనుమాన్ గడి వరకు జన సమూహం చొచ్చుకు వచ్చింది. హనుమాన్ గడివద్ద మరల పెద్ద ఎత్తున సంఘర్షణ ప్రారంభమైంది. అక్కడి వరకు కరసేవకులకు నాయకత్వం వహిస్తూ వచ్చిన శ్రీఎస్.సి. దీక్షిత్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

శ్రీ నరేంద్ర నేతృత్వంలో పెద్ద బృందం భద్రతా దళాలతో ఘర్షణ పడుతున్న సమయంలో హటాత్తుగా, పోలీసులు అరెస్టు చేసి బస్సులో ఎక్కించిన కరసేవకులలో ఒక అతిసాహసి అయిన రాంప్రసాద్ అనే సన్యాసి డ్రైవర్‌ను ప్రక్కకు నెట్టి బస్సును వేగంగా నడిపించుకుని జన్మస్థాన్ వైపుకు దూసుకునిపోయాడు. ఈ హటాత్పరిణామానికి నిర్ఘాంతపోయిన భద్రతాదళాలు తేరుకునేలోపలే ఆబస్సుఏడు బలమైన బారికేడ్లను ఛేదించుకుని దాదాపు మందిరం వద్దకు వచ్చేసింది. లోపల ఉన్న కరసేవకుల హర్షోల్లాసాల మధ్య చిట్టచివరి బారికేడ్‌ను ఢీకొనడంతో ఆబస్సు అదృష్టం సమాప్తం అయి ఆగిపోయింది. పోలీసులు ఆడ్రైవ్ చేసిన సాధువును అరెస్ట్ చేసి, విపరీతంగా కొట్టుకుంటూ తీసుకుని పోయారు.

ఈ సంఘటనతో కరసేవకుల ఉత్సాహం రెట్టింపయింది. వారు బస్సువెనుక పరిగెత్తి ఆఖరి బారియర్ వద్దకు చేరుకున్నారు. భద్రతా దళాల వారు అక్కడ

మళ్ళీ వారిని నిలువరించారు. ఈలోగా సందులు గొందులు గుండా పోలీసులతో పోరాడుతూ ఇంకా అనేకమంది కరసేవకులు హనుమాన్ గఢివద్దకు చేరుకోసాగారు.

అక్కడ ఉన్న జిల్లామేజిస్ట్రేట్ రామశరణ్ శ్రీవాత్సవ మైక్రోఫోన్ పై గొంతు చించుకుంటూ కాల్పులు జరుపుతామని కరసేవకులను బెదిరించారు. అయినా ఎవరూ వెనకకు తగ్గలేదు. ముందుకురికారు. [illegible] బారియర్‌ను కూడా వారు ధ్వంసం చేశారు. అయితే అక్కడితో వారి ఆటంకాలు తీరిపోలేదు. చివరి బారియర్‌కు జన్మస్థాన్ ద్వారానికి మధ్యన బి.ఎస్.ఎఫ్., సి.ఆర్.పి. జవాన్లు గోడలా నిలుచున్నారు.

అంతలో శ్రీవాత్సవ పరిస్థితి చేయి దాటుతోందని భావించి ఫైరింగ్‌కు ఆదేశాలిచ్చాడు. అక్కడున్న బి.ఎస్.ఎఫ్. సైనికులు నిరాయుధులైన కరసేవకులపై కాల్పులు జరపడానికి అంగీకరించక పక్కకు తప్పుకున్నారు. దాంతో ఉత్సాహం పెచ్చిన కరసేవకులు ముందుకుదూకారు. శ్రీవాత్సవ ఫైరింగ్‌కు మళ్ళీ ఆదేశాలిచ్చాడు. ఈసారి సి.ఆర్.పి. జవాన్లు కాల్పులు ప్రారంభించారు. మొదట్లో గాలిలోకి కాల్పులు జరిపారు. అయినా కరసేవకులు చెక్కుచెదరలేదు. దాంతో తుపాకిగొట్టాలు వారిపైకి తిరిగాయి. మొదటి వరుస కరసేవకులు 12 మంది కుప్పకూలి మరణించారు. తమ సహచరులు పోలీసుల తుపాకిగుండ్లకు బలి అవడంతో ఇక మిగిలిన వేలాది కరసేవకుల ఆవేశానికి అంతులేకుండా పోయింది. ఛాతీలు విరుచుకుని వారు ముందుకు దూకారు. కొందరు సి.ఆర్.పి. వారివైపు లంఘిస్తే, కొందరు శ్రీవాత్సవ వైపు దూసుకుపోయారు. అయోధ్య ప్రజానీకానికి కూడా పోలీసులు రామభక్తులపై సాగించిన కాల్పులకు పట్టరాని ఆవేశం వచ్చింది. ఇండ్లపైనుండి భద్రతా దళాలపై రాళ్ళ వర్షం కురిపించారు. ఈమధ్యలో శ్రీ వాత్సవ పలాయనం చిత్తగించాడు. దాంతో మనకెందుకులే అనుకున్నారో ఏమో! సి.ఆర్.పి. జవాన్లు కూడా రాళ్ళవర్షం నుండి కాపాడుకోవడానికి కకావికలై పరిగెత్తారు.

సరిగ్గా 12 గంటలకు ప్రధానద్వారం వద్దకు దాదాపు వేయిమంది కరసేవకులు చేరుకున్నారు. 4ని||లలో అతలుపులు వీరి ధాటికి తెరుచుకున్నాయి. లోపల పి.ఎ.సి. జవాన్లు ఉన్నారు. అయితే చొచ్చుకు వచ్చిన ఈకరసేవకులను చూసి, వీరంతా ప్రభుత్వ అనుమతితో వచ్చారని అనుకున్నారో ఏమో! ప్రక్కకు తొలగి వారికి దారి ఇచ్చారు.

'రామ్‌లాలా హమే ఆయోహై' - "రామచంద్ర ప్రభూ! మేం వచ్చేశాం" అంటూ ఆనందోత్సాహాలతో కేకపెట్టి, ఆకరసేవకులు జన్మస్థాన్‌పై సాష్టాంగపడ్డారు. లేచి 'కరసేవ' ప్రారంభం చేసారు. అక్కడ కొద్దిగా మట్టిని త్రవ్వి, సంకేతరూపంలో పునాది ప్రారంభించడం కరసేవ. అపనిని వారు ప్రారంభించారు.

వారివద్ద ఎలాంటి ఉపకరణాలు లేవు. ఆ ఇనుప బారియర్లను ఛేదించుకుని వచ్చేసమయంలో దొరికిన కొన్ని ఇనుపకడ్డీలే వారికి ఆయుధాలు.

ఈలోగా కొందరు ఉత్సాహం పట్టలేని యువకులు ఒకరి భూజాలపై ఒకరు ఎక్కి, మందిరపు గోపురాలపైకి చేరుకున్నారు. జాతికే కళంకమైన ఈబాబరీ కట్టడాన్ని తొలగించేపనిని ప్రారంభించారు. అది కూడా సంకేతమాత్రంగానే. ఈలోగా కొందరు యువకులు ఆ గోపురశిఖరంపై కాషాయ పతాకం ఎగురవేశారు. 'జై శ్రీరాం' అక్కడి నుండి విజయోత్సాహంతో వారు పెట్టిన కేక మొత్తం అయోధ్య అంతటా ప్రతిధ్వనించింది.

గోపురాలపై కాషాయ పతాకాలు ఎప్పుడైతే కనిపించాయో, ఇక కరసేవకులు, అయోధ్య ప్రజల ఆనందానికి అంతులేదు. రోడ్లపై వారు నాట్యాలు చేసారు. మిఠాయిలు పంచిపెట్టారు. మహిళలు సైతం వందల సంఖ్యలో రోడ్లపైకి వచ్చి 'జై శ్రీరాం' నినాదాలు చేయడం మొదలు పెట్టారు. కొందరు ఉత్సాహవంతులైన కరసేవకులు భద్రతా దళాలను అభినందించడం మొదలు పెట్టారు. కొందరైతే వారి కాళ్ళకు దండాలు పెట్టారు.

'యేఅందర్ కీ బాత్ హై పోలీస్ హమారీ సాథ్ హై'- (ఇది మనలోమన మాట. పోలీసులు మాపక్షానే ఉన్నారు) - అంటూ నినాదాలు మొదలు పెట్టారు ఇంకొందరు.

ఒక 20ని॥ల పాటు మందిరంలో కరసేవకుల రాజ్యం నడిచింది. సరిగ్గా ఆసమయంలో ఒక హెలికాప్టర్ మందిరంపైన దర్శనం ఇచ్చింది. తక్కువ ఎత్తులో ఎగురుతున్న కారణంగా అందులో ఉన్నవ్యక్తులను అయోధ్యలో ఉన్న ప్రజలు సులభంగానే గుర్తు పట్టారు. ఒక ఉన్నత సైనికాధికారి, ముఖ్యమంత్రి ములాయంసింగ్, మరొక మంత్రి మహమ్మద్ ఆజంఖాన్‌లు ఆహెలికాప్టర్‌లో ఉన్నారని ప్రజలు చెప్పుకోసాగారు. ములాయం పేరువినగానే ఆగ్రహం పట్టలేని కొందరు కరసేవకులు రోడ్డుమీదనుండి, ఇండ్లపై కప్పుల మీదనుండి హెలికాప్టర్‌పై రాళ్ళు విసరడం ప్రారంభించారు.

హెలికాప్టర్ నుండి భద్రతాదళాలకు 'రెడ్ఎలర్ట్' సందేశం అందింది. వెంటనే ఒక అధికారి మందిరంలోపల కాల్పులకు ఆదేశాలిచ్చాడు. మందిరం లోపలికి ప్రవేశించిన సి. ఆర్.పి. జవానులు, దానిని ఖాళీ చేయించేనెపంతో కాల్పులు సాగించారు. నిజానికి అప్పటికి కొద్దిగాముందే పోలీసులు శ్రీ శిరీష్ చంద్ర దీక్షిత్‌ను అక్కడకు తీసుకుని వచ్చారు. "మన లక్ష్యం నెరవేరింది. ఇక వెనకకు మరలండి" అని ఆయన చేసిన విజ్ఞప్తిననుసరించి కరసేవకులు వెనకకు తిరిగిరావడం ప్రారంభించారు కూడా. అయితే ఎటువంటి కారణం లేకుండా

పోలీసులు సాగించిన కాల్పులలో ఇద్దరు మరణించారు.వారిలో ఒకరు సాధువుకాగా, రెండవవారు 14సం.ల రాజేంద్ర కుమార్ యాదవ్ అనే బాలుడు. ఈబాలుడే మొదటిగా గోపురంపైకి ఎక్కి భగవా పతాకాన్ని ఎగురవేశాడు. ఆవిధంగా శ్రీరామజన్మభూమిలో, ఆరాముని సన్నిధిలో, ఆరామకార్యంలో అమరుడైన మొట్టమొదటి కరసేవకుడు రాజేంద్రయాదవ్.

నెలల తరబడి, కోట్లాది రూపాయలు వెచ్చించి ములాయం చేసిన భద్రతా వలయాన్నీ రామభక్తుల రాష్ట్రశక్తిముందు ఛిన్నాభిన్నం అయిపోయాయి. దిగ్విజయంగా కరసేవ ప్రారంభమైంది. అయితే 20 విలువైన రామభక్తుల ప్రాణాలు ఆకార్యంలో బలిఅయ్యాయి.

అవును మరి! మహోత్కార్యాలు మహత్తర త్యాగాల ద్వారానే సాధ్యమౌతాయి.

అయోధ్య సంఘటనలను ప్రభుత్వ బాకాలుగా మారిన రేడియో, టెలివిజన్లు మసిపూసి మారేడు కాయజేసే ప్రయత్నం చేసాయి. అయినా సత్యసూర్యప్రకాశం ఆపడం ఎవరితరం! కొద్దిగంటలలో వార్త దేశమంతా పాకిపోయింది. ప్రజలు మరల దీపావళి జరుపుకున్నారు. ఊరేగింపులు, మిఠాయిలు పంచిపెట్టడం.. స్త్రీ, పురుష భేదం లేకుండా ప్రజలందరూ వాటిలో పాల్గొన్నారు.

అయోధ్యలో మాత్రం ఒకప్రక్క విజయోత్సాహంతో బాటు, మరొక ప్రక్క అమరకరసేవకుల స్మృతితో అందరి హృదయాలు బరువెక్కిఉన్నాయి.

అక్టోబర్ 31, నవంబర్ 1 తేదీలు ఉద్రిక్తంగానే ఉన్నా, ప్రశాంతగానే గడచిపోయాయి. ఈలోగా 30వతేదీకి చేరుకోలేక పోయిన వేలాదిమంది కరసేవకులు వచ్చి చేరారు. అందరి మనస్సులలో మందిరంలో ప్రవేశించి 'రామలలా' దర్శనం చేసుకున్న తరువాత తిరిగి వెళ్ళాలన్న కాంక్ష ప్రబలంగా ఉంది.

ఇంతలో హటాత్తుగా పోలీసుల కస్టడీనుండి తప్పించుకున్న సింఘాల్, దీక్షిత్‌లు 1వ తేదీ సాయంత్రం మణిరాం ఛావనీ వద్ద ప్రత్యక్షం అయ్యారు. నవంబర్ 2వ తేదీన మరల శాంతియుతంగా మందిర ప్రవేశానికి ప్రయత్నించాలని నిర్ణయం జరిగింది.

దక్షిణ, పశ్చిమ భారతదేశానికి చెందిన కరసేవకులు ఒక వైపునుండి, మిగిలిన వారు ఒకవైపునుండి బయలుదేరి హనుమాన్ గఢీవద్ద కలుసుకోవాలని నిర్ణయమైంది. అక్టోబరు 30 తరువాత అయోధ్య రెండు రాజ్యాలుగా మారిపోయింది. మణిరాం ఛావనీ, దిగంబర్ అఖాడా ప్రాంతమంతా కరసేవకుల ఆధీనంలో ఉంది. అక్కడ కర్ఫ్యూప్రభావం ఏమాత్రం లేదు. ఆఖరికి దుకాణాలు కూడా తెరిచారు. హనుమాన్ గఢీ, జన్మస్థాన్ ప్రాంతం మాత్రం పూర్తిగా భద్రతాదళాల ఆధీనంలో ఉంది. అక్కడ కర్ఫ్యూఖచ్చితంగా అమలులో ఉంది.

అనుకున్న ప్రకారం 2వతేదీ ఉదయం మణిరాంఛావనీ వద్దనుండి రెండు దిశలలో యాత్రలు ప్రారంభమయ్యాయి. కొద్దిదూరంలోనే భద్రతాదళాలు ఎదురుపడ్డాయి. వెంటనే కరసేవకులు రోడ్లపై బైఠాయించి రామనామ జపం మొదలు పెట్టారు. అలా ప్రాకుతూ ప్రాకుతూ మందిరం వరకు చేరాలన్నది వారి పథకం.

ఈలోగా హిండాల్‌కో వసతి గృహం నుండి సాధ్వి ఉమాభారతి తప్పించుకుని అయోధ్యచేరుకున్నారు. తలనీలాలు సమర్పించుకుని, 300కి.మీ.లు కారులో ప్రయాణించి, పోలీసులకు చిక్కకుండా ఆమె అయోధ్యకు చేరుకున్నారు. దాంతో కరసేవకులకు మరింత ఉత్సాహం వచ్చింది. ఆమెనాయకత్వంలో ఉత్తరభారత కరసేవకులు బయలు దేరారు. కొద్దిదూరం రాగానే భద్రతాదళాలు ఆమెను అరెస్టు చేశారు. దాంతో ఆకరసేవకులు రోడ్డుపై బైఠాయించి రామధున్ గానం చేయసాగారు.

వారు పూర్తిగా నిరాయుధులుగా ఉన్నారు. కనీసం జెండాకర్రలను కూడా వారినాయకులు అనుమతించలేదు. అలాంటి నిరాయుధులైన ఆకరసేవకులపై పోలీసులు పాశవికంగా దాడి చేశారు. మొదటగా బాష్పవాయుగోళాలు ప్రయోగించారు. తెల్లని పొగ ఆప్రాంత మంతా కమ్ముకోగానే విచక్షణా రహితంగా కాల్పులు మొదలు పెట్టారు. తుపాకులను కాళ్ళకు కాక తలలకు ఎక్కుపెట్టారు. పట్టుకుని మరీ కాల్చారు. ఇండ్లలో తలదాచుకున్న వారిని బైటకు ఈడ్చి కాల్చారు. శవాలను తీసుకుని పోవడానికి వచ్చిన వారిని కాల్చారు. అయినా ఏ కరసేవకుడూ వెనుదిరగలేదు. గుండ్లు తగిలినా ముందుకేసాగారు. అందుకే ప్రతిశవంమీద ఛాతీపైనే తూటా దెబ్బలున్నాయి. వీపువైపు కాదు.

మరణించిన వారిలో కలకత్తాకు చెందిన రామ్‌కొఠారీ, శరత్ కోఠారీ అనే యువకులు ఉన్నారు. వారిరువురే 30వతేదీన గోపురాలపై మొట్టమొదటిగా ఎక్కినది. వారిని 'పాయింట్' బ్లాంక్ రేంజిలో కాల్చి చంపారు. తమ సహచరుల దురాగతాలను చూడలేక పోలీసులే కన్నీళ్ళు కార్చారు.

ప్రజల నిరసననైతే వర్ణించనలవి కాదు. ఆసాయంత్రం అయోధ్యలో మహిళలు కనిపించిన పోలీసునల్లా రాళ్ళతోకొట్టారు ఫైజాబాద్ లో పెద్దపెద్ద సైనికాధికారులు, పోలీసు అధికారుల భార్యలతోసహా పెద్ద సంఖ్యలో మహిళలు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు. స్వయంగా తమ భర్తలపైనే తీవ్రనిరసనను వారు బహిరంగంగా వ్యక్తం చేసారు.

దేశమంతా ఈదారుణ మారణకాండను గురించి విని దుఃఖంలో మునిగిపోయింది. బిజెపి, పరిషత్‌లు అనేకచోట్ల సంతాప సభలు, తిలాంజలి కార్యక్రమాలు నిర్వహించాయి. వాటిలో 'కోట్లాది హిందూసోదరులు పాల్గొన్నారు. అమరులైన

తమ సోదరులకు అశ్రుపూరిత శ్రద్ధాంజలిని సమర్పించారు.

జలియన్ వాలా బాగ్‌ను మరపించేలా సాగిన ములాయం మూక దౌర్జన్యంలో నవంబర్ 2వతేదీన మరణించిన వారిసంఖ్య లెక్క జెప్పడం కష్టం. ఎందుకంటే భద్రతాదళాలు శవాలను కూడా మాయం చేశారు. సుమారు 100మంది పైగా మరణించారని పరిషత్ కథనం.

ప్రజానీకపు ప్రేమాదరణలు

యు.పి. రాష్ట్ర ప్రభుత్వం విషం గ్రక్కుతూఉన్నా, యు.పి. ప్రజలుమాత్రం కరసేవకులను కన్న బిడ్డల వలె అదరించారు. నిజానికి వారి సహకరం లేకపోతే కరసేవకులు మరెన్ని కష్టాల పాలయ్యేవారో!

అనేక జైళ్ళలో నిర్బంధితులైన కరసేవకులకు పోలీసులు పచ్చిమంచినీళ్ళయినా ఇవ్వలేదు. పురప్రజలే రోజుల తరబడి వేలాదిమందికి తమ స్వంత ఖర్చులతో ఆహారాన్నందజేశారు. పోలీసుల బారిన పడకుండా వారిని రహస్యంగా దాచడంలో, సురక్షితమైన మార్గంలో వారిని పంపించడంలో గ్రామ ప్రజలు చూపిన శ్రద్ధ అపూర్వమైనది.

ప్రతి గ్రామంలో ప్రజలు కుల, వర్గ విచక్షణలేకుండా ముందుకొచ్చి కరసేవకులకు సహకరించారు. వారికి ఆశ్రయమిచ్చారు. అన్నం పెట్టారు. అక్కడినుండి వేరేగ్రామానికి చేరుకునేవరకు అవసరమైన ఆహారాన్ని కట్టి ఇచ్చారు. దగ్గరుండి మార్గ దర్శనం చేశారు. నిరుపేద ప్రజలు సైతం తమవద్ద ఏం ఉంటే అది... అటుకులో, బెల్లమో, ఎండురొట్టెలో ... ప్రేమతో ఆ కరసేవకులకు సమర్పించుకున్నారు.

ముఖ్యంగా మహిళలు చూపిన ఆదరణ అపూర్వం. అనేక గ్రామాలలో కర్ఫ్యూను అతిక్రమించి, సందేశాలు జారవేసినది మహిళలే. ఒక్కొక్కసారి తాము బైటకు పోవడం అసాధ్యమైనప్పుడు తమ చిన్నారి పిల్లలను, ధైర్యంగా ప్రోత్సహించి, వారిద్వారా సందేశాలు పంపేందుకు కూడా సిద్ధపడ్డారు వారు. ఎక్కడెక్కడ పోలీసులు ఉన్నారో తెలుసుకుని వచ్చి, కరసేవకులు ఆమార్గం గుండా వెళ్ళడని జాగ్రత్తచెప్పేపనిని అనేక గ్రామాలలో మహిళలే చేపట్టారు.

అయోధ్యలో మహిళలయితే అపూర్వరీతిలో కరసేవకులకు సహకరించారు. బాష్పవాయువు వదిలినపుడు కళ్ళు మండకుండా ఉండడం కోసం ప్రతిరోజు స్త్రీలు సున్నం పట్టుకుని ఇంటిముందు నిలబడేవారు. ఆసున్నం కళ్ళకు రాసుకుంటే కళ్ళుమండవు. అలాగే బాష్పవాయుగోళాలు పోలీసులు వదిలి పెడితే స్త్రీలు వాటిపై ఇండ్లపైకప్పులనుండి, వరండాలనుండి నీళ్ళు గుమ్మరించి పొగరాకుండా చేసేవారు. గోనెసంచులను తడిపికరసేవకులకు ఇచ్చేవారు. గోళాలు పడగానే వారు ఆసంచులతో గోళాలను కప్పివేసే వారు. లాఠీ ఛార్జీలు, ఫైరింగ్‌ల సమయాలలో

కరసేవకులను తమ ఇండ్లలో దాచిపెట్టిన స్త్రీలు ఎందరో! భద్రతా దళాలు ఇండ్లపై దాడిచేస్తే వారికి అడ్డంగా నిలిచారు అనేక మంది స్త్రీలు. నవంబర్ 2వతేదీ మారణహోమంతరువాత అయోధ్యలో ఏస్త్రీ కూడా పోలీసులకు పచ్చి మంచినీళ్ళయినా ఇవ్వలేదు. పైపెచ్చు ఆతరువాత క్రొత్తగా ఏకరసేవకుడు కనిపించినా కన్నీళ్ళు పెట్టుకుంటూ 'బాబూ! వాళ్ళు రాక్షసులు. మీరు వెనక్కి వెళ్ళిపోండి' అని ప్రార్థించారు అనేకమంది స్త్రీలు.

వారు చూపిన ఆత్మీయత కరసేవకులను ఎంతగా కదిలించిందంటే అయోధ్య నుండి తిరిగివెళ్తూ చాలామంది కరసేవకులు మళ్ళీ ఆగ్రామాలకు వెళ్ళి, వారి వద్ద కన్నీటితో వీడ్కోలు తీసుకుని మరీ వెనుదిరిగారు.

జైళ్ళుకాదు - నరక కూపాలు

కరసేవకులను నిర్బంధించడానికని ఏర్పాటు చేసిన వందలాది తాత్కాలిక కారాగారాలు అత్యంత ఘోరమైన స్థితిలో ఉన్నాయి. స్నానం, కాలకృత్యాలు, భోజనం వంటి కనీస సదుపాయాలు కూడాలేవు. ఊహించని స్థాయిలో కరసేవకుల వెల్లువ వచ్చి పడడంతో అప్పటికప్పుడు ప్రభుత్వ భవనాలను, కూరగాయల మార్కెట్లను సైతం తాత్కాలిక కారాగారాలుగా మార్చివేశారు.

లక్నోలో ప్రధాన కూరగాయల మార్కెట్టులో 5వేలమంది కరసేవకులను నిర్బంధించారు. కనీసావసరాలకు ఏమాత్రం సౌకర్యాలు కల్పించబడని ఆ కారాగారంలోనే ప్రఖ్యాత మరాఠీ సంగీత దర్శకులు శ్రీ సుధీర్ ఫడ్కే, కలకత్తాకు చెందిన ప్రముఖ హృద్రోగనిపుణులు, కలకత్తా సంఘచాలకులు అయిన డా.సుజిత్‌ధర్ వంటి ప్రముఖులను సైతం నిర్బంధించారు. వీరుకాక వేలాదిమంది ఇతరకరసేవకులను చలికి, ఆకలికి రోడ్లమీదనే వదిలివేశారు. జైళ్ళలో స్థలాలులేవని... అర్ధరాత్రి పట్టణప్రజలు వారి దురవస్థను చూసి వారికి ఆహారం అందించవలసి వచ్చింది

అనేక జైళ్ళలో కరసేవకులపై అత్యాచారాలు జరిగాయి. లాఠీఛార్జీలు జరిగాయి. ఎమర్జెన్సీ దురాగతాలను మరిపించే రీతిలో మారణకాండ జరిగింది. నమూనాకు ఉన్నావ్ జైలులో జరిగిన సంఘటనలు చదివితే చాలు.

జైలులోని కరసేవకులు అక్టోబర్ 30న నమూనా రామమందిరాన్ని జైలులోనే తయారుచేసి, కరసేవ ప్రారంభించే ప్రయత్నంలో ఉన్నారు. ఇంతలో సుమారు వందమంది కర్రలు, రాడ్లతో వారిని చుట్టుముట్టారు. వారిలో జైలు ఖైదీలు అధికులు ఉన్నారు. కాగాకొందరు జైలు ఉద్యోగులు కూడా ఉన్నారు. జైలరు సమక్షంలో 45నిమిషాలపాటు వారు కరసేవకులను చితకబాదారు. వర్ణించనలవి కాని అత్యాచారాలు సాగించారు. ఆసంఘటనలో 30మంది కరసేవకులు తీవ్రంగా

గాయపడ్డారు. హర్యానాకు చెందిన 9మంది కరసేవకులు ఆచూకీ తెలియకుండా పోయింది. వారి శవాలు జైలువెనుక భాగాన గోడవద్ద పడి ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కరసేవకుల వద్ద డబ్బు, బంగారు ఆభరణాలు వగైరా సామాగ్రి, దోచుకున్నారు.

ఆజైలులో మహారాష్ట్రకు చెందిన మహిళా కరసేవకులు కూడా నిర్బంధంలో ఉన్నారు. ప్రొఫెసర్లు న్యాయవాదులు, ప్రభుత్వోద్యోగినుల వంటి ఉన్నత విద్యావంతులైన ఆ మహిళలతో అనుచిత రీతిలో జైలు ఉద్యోగులు వ్యవహరించారు. 'తపంచాలు' (సింగిల్ బోర్‌గన్‌లు) ఉన్నాయోమో పెదకాలంటూ, పురుష అధికారుల ముందే వారిని సోదా చేసారు. అక్టోబర్ 26వతేదీ జైలు అధికారుల ప్రోత్సాహం మహిళా ఖైదీలు మండుతున్న కట్టెలతో దాడిచేసి వారిని గాయపరిచారు. 36గంటల వరకు వారికి టెట్నస్ ఇంజక్షన్ కూడా ఇవ్వలేదు.

అనేక ఇతర జైళ్ళలో కూడా ఇలాంటి అత్యాచారాలెన్నో జరిగాయి. వాటిలో కొన్ని వెలుగు చూశాయి. కొన్ని ఇంతవరకు బైటకు రాలేదు. సీతాపూర్ జైలులో 2రోజుల పాటు భోజనం లేని కరసేవకులు ఆకలితో ఆహారం అడిగితే వారికి లాఠీదెబ్బలు తినిపించారు. గ్రామస్తులు భోజనం తీసుకునివస్తే, వారిని తరిమికొట్టి వారు తెచ్చిన పదార్థాలు ఆ ఆకలితో నకనకలాడుతున్న కరసేవకుల ముందే తాము సుష్టుగా భోంచేశారు. మిగిలినవినేలపాలు చేశారు.

పజరోనా జిల్లా ప్రచారక్ వద్దనుండి 900 రూపాయిలధనం, కళ్ళజోడు, రాజదూత్ మోటర్‌సైకిల్, హెచ్.ఎమ్.టి. కోహినూర్‌వాచీ, పెన్ను తీసేసుకున్నారు. వాటిని తిరిగి అతడికి ఇవ్వనేలేదు.

ఇలా లెక్కలేనన్ని అత్యాచారాలను కరసేవకులు భరించవలసివచ్చింది. విదేశీ పరిపాలకులు సైతం సాగించని దమనకాండను స్వదేశీ ప్రభుత్వం సాగించింది. అయినా కరసేవకులు ఆగ్రహం చెందలేదు. హింసకు పాల్పడలేదు. శాంతియుదంగా, మౌనంగా అన్నీ సహించారు.

చివరికి అనుకున్నది సాధించారు.

విఫలమైన గూఢచారీ వ్యవస్థ

అక్టోబర్ 30 వతేదీ కరసేవ ఘనవిజయం యు.పి. రాష్ట్ర ఇంటెలిజెన్సీశాఖ ఘోరవైఫల్యాల గాధలెన్నో చెబుతుంది. కరసేవ ఉధృతిని అంచనా వేయడంలో వారు ఘోరంగా విఫలం అయ్యారు. నిజానికి, అక్టోబర్ 29వతేదీ అయోధ్యలో ఒక ఉన్నత సి. బి.ఐ. అధికారి పత్రికా విలేఖరుల వద్దకు వచ్చి 'చూశారుకదా! ఈపరిస్థితులలో కరసేవ జరుగుతుందంటారా?' అని ప్రశ్నించాడు. కొద్దిగంటలలో

అయోధ్యను ముంచెత్తనున్న కరసేవకుల తరంగాలను వారు కనిపెట్టలేక పోయారు. ఇంతకంటే వైఫల్యం ఇంకేం కావాలి!

ప్రభుత్వపు భారీ రక్షణ వలయాలను అధిగమించి అయోధ్యచేరిన కరసేవకుల సంఖ్య తక్కువేమీకాదు. దాదాపు 50వేలమంది అయోధ్య, చుట్టుప్రక్కల గ్రామాలకు చేరుకోగలిగారు. దాదాపు 200కి.మీ. నడిచి వారు అయోధ్యకు చేరుకున్నారు.

సింఘాల్ సాహసం: విశ్వహిందూ పరిషత్ సంఘటనా కార్యదర్శి శ్రీ అశోక్ సింఘాల్‌ను అరెస్ట్ చేయాలని యు.పి. ప్రభుత్వం శత విధాల ప్రయత్నించింది. ఆయన కూడా అరెస్టయితే ఉద్యమాన్ని నడిపించే వారే ఉండరన్నది ములాయం కుట్ర. కానీ గూఢాచారి శాఖ సమర్థతను అపహాస్యం చేస్తూ శ్రీసింఘల్ 30వతేదిన అయోధ్యలో ప్రత్యక్షం అయ్యారు.

26వతేదిన ఢిల్లీనుండి ప్రయాగరాజ్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరిన శ్రీసింఘల్ ఆలీఘర్‌వరకు ఎ.సి.బోగీలోను, అక్కడినుండి కాన్పూరు వరకు రెండవతరగతిలోను ప్రయాణించారు. కాన్పూరులో జనరల్ బోగీలోకి మారారు. రైలు సుబేదార్ గంజ్ - అలహాబాద్‌ల మధ్య నెమ్మదిగా ప్రయాణిస్తున్న సమయంలో నడుస్తున్న రైలులో నుండి దిగిపోయారు. అక్కడి నుండి కాలినడకన, రిక్షాలో అలహాబాద్ చేరారు. స్నానం చేసి, కార్యకర్తల సమావేశంలో ప్రసంగించి, తిరిగి అక్కడినుడి కారులో కొంతదూరం, ఆతరువాత స్కూటర్‌పై కొంతదూరం ప్రయాణించి గూఢాచారి శాఖను నవ్వుల పాలు చేస్తూ 29వతేదీ సాయంత్రానికి ఫైజాబాద్ చేరుకున్నారు.

30వతఈదీ ఉదయం పోలీసులు ఫైజాబాద్ ఆసుపత్రిలో చేరిస్తే మరల అక్కడా పోలీసుల కళ్ళు గప్పి తప్పించుకున్నారు.

మరొక పరిషత్ నేత శ్రీదీక్షిత్ కూడా పోలీసులకు చిక్కకుండా అయోధ్యకు చేరుకున్నారు. ఎలా చేరారని ప్రశ్నించినపుడు ఆయన నవ్వుతూ 'అవిషయం బైటపడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడిపోతాయి' అన్నారు.

జాతిని ఏకం చేసిన కరసేవ

బహుశ: భారత దేశ చరిత్రలో స్వాతంత్ర్యోద్యమం తరువాత జాతి మొత్తాన్ని సమైక్యపరచిన ఏకైక కార్యక్రమం రామమందిర నిర్మాణమేనేమో! మొన్నటి కరసేవలో కూడా అలాంటి ఎన్నో ఉదాహరణలు కళ్ళముందు నిలిచాయి.

భారతదేశ చరిత్రలో మునుపెన్నడూ జరగని స్థాయిలో ఈ ప్రజాఉద్యమం నడిచింది. స్వాతంత్ర్యోద్యమ సమరంలో ఉప్పుసత్రాగ్రహం సందర్భంగా 60వేల మంది జైళ్ళకు వెళ్ళారు. 1975-77 అత్యవసర పరిస్థితి సమయంలో లక్షా

పాతికవేల మంది అరెస్టయ్యారు.కాగా మొన్నటి కరసేవ ఉద్యమసందర్భంలో 7 1/2 లక్షల మంది అరెస్టు చేయబడ్డారు.

దేశం నాలుగు మూలల నుండి భాషాప్రాంతకుల వర్గ రాజకీయ విభేదాలన్నీ పక్కన బెట్టి ప్రజలు సమైక్య హైందవ శంఖారావం పూరించారు. వారిలో పెద్దసంఖ్యలో వనవాసులు ఉన్నారు. వెనుకబడిన వర్గాల వారున్నారు. ధనవంతులున్నారు. నిరుపేదలున్నారు. విభిన్న రాజకీయ పక్షాలవారున్నారు. ఆఖరికి పెద్ద సంఖ్యలో ముస్లింలు సైతం ఉన్నారు.

ములాయం తాను వెనుకబడిన వర్గాల నాయకుడినని, రామమందిరం అగ్రవర్ణాల వారి కుట్ర అని ప్రచారం చేశాడు. కానీ చివరకి ఆయన స్వంత జిల్లా అయిన ఇటావాలోనే పెద్ద సంఖ్యలో యాదవులు కరసేవకులను స్వాగతించారు. ఆదరించారు. నిజానికి ఆరోజు శిఖరంపై జెండా ఎగురవేసిన మొట్టమొదటి బాలుడు రాజేంద్రయాదవ్. అతడే ములాయం యాదవ్ తుపాలకులకు మొదటిగా బలి అయిన వ్యక్తి కూడా. నాగపూర్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్.పి. బన్వారీలాల్ పురోహిత్ కరసేవలో పాల్గొన్నారు. ఫలితంగా ఆయన పార్టీ బహిష్కరణకు గురయ్యారు కూడా.

ఇక ముస్లింలు సైతం పెద్ద సంఖ్యలో కరసేవలో పాల్గొన్నారు. ఇండియన్ ముస్లిం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్తర్ అబ్బాస్ నక్వీ, తన 3వందల మంది సహచరులతో లక్నోలో కరసేవకు బయలుదేరుతూ అరెస్టయ్యాడు. ఆసంస్థ బొంబాయి శాఖ కార్యదర్శి అయిన ఔరంగాబాద్‌కు చెందిన అబ్దుల్ రషీద్‌షేక్ అయోధ్యలో పోలీసుల కాల్పులలో మరణించాడు.

ప.బెంగాల్‌లో దేవీగంజ్, రామ్‌గంజొ, ఇస్లాంపూర్‌ల నుండి మూడువందల మంది ముస్లింలు కరసేవకు బయలు దేరారు. వారందరి తలలకు ఎఱ్ఱని పట్టీలు కట్టి ఉన్నాయి. వాటిపై 'జైశ్రీరం' అని వ్రాసి ఉంది. వారిలో ఒక 15సం.లో బాలుడు ఉన్నాడు. 'అయోధ్య' బాబరు జన్మస్థలమా? రాముడి జన్మస్థలమా?' అని బాలుడు అమాయకంగా ప్రశ్నిస్తున్నాడు. 'ఈ ప్రశ్న సయ్యద్ షహబుద్దీన్‌ను అడగాలి' అంటూ హేళనగా అన్నాడు, అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్న అష్ఫాక్.

ఇక కరసేవకులపై ములాయం దమనకాండ ఒకరకంగా మేలే చేసింది. అరెస్టులను తప్పించుకునేందుకు గ్రామ గ్రామాలకు వెళ్ళిన కరసేవకులు 'ఈ జాతి అంతా ఒక్కటే' అనే సందేశాన్ని తీసుకని వెళ్ళారు. ఉత్తర దక్షిణాలు,హిందీ, హిందీయేతరులు, అర్య ద్రవిడులు ఈ బూటకపు సిద్ధాంతాల భ్రమలన్నింటనీ తుత్తునీయులు చేసిది కరసేవ, సమస్త భారత ప్రజానాకాన్ని సమైక్య పరచేది

రామనామమే అని ఋజువయింది. గ్రామస్తుల ఆత్మీయతలో, ప్రజల సహకారంలో, కరసేవకుల సంకల్పాలంలో అది స్పష్టంగా గోచరిమైంది.

ఇది ప్రారంభం మాత్రమే

కరసేవ విజయవయవంతంగా ప్రారంభమైంది. అరకంగా ఒక మెట్టు మనం ఎక్కినట్లే. అయితే మన లక్ష్యం అక్టోబర్ 30 వతేదీన పూర్తి కాలేదు. నిజానికి ఆరోజున మన యాత్ర ప్రారంభమైంది.

భవిష్యత్తులో భవ్యమైన రామమందిర నిర్మాణం పూర్తి చేయవలసిన బృహత్తర బాధ్యత మనపై ఉంది. ఆదిలో ఎదురైన కష్టాలు అంతంవరకు ఉంటాయని మనం మరువరాదు. అందుకు మనం సన్నద్ధం కావాలి. జాతిని సన్నద్ధం చేయాలి

జాతిని సన్నద్ధం చేయడమనేది మన అంతిమ లక్ష్యం. రామమందిర నిర్మాణం తోబాటు రామరాజ్య నిర్మాణం కూడా జరగాలి. అంటే హిందూ సమాజంలో సంఘటనను, సమరసతను, సంస్కారాన్ని నిర్మించాలి. అది కూడా మన కరసేవలో ఒక భాగమే.

ఇది నిర్మాణ కార్యం ఇందులో హింసాద్వేషాలకు తావులేదు. అశాంతి ఆందోళనలకు స్థానంలేదు. శాంతియుత, అహింసా మార్గాన, ప్రేమాదరణలు పంచుతూ, అందరినీ కలుపుకుంటూ మనం ఈ లక్ష్యం పూర్తికై ముందుకు సాగాలి.

త్యాగాలు, బలిదానాల పథం ఇది. అమరత్వపు సోపానంఇది. ఈకృషిలో తనువుచాలించిన వారు ధన్యులు. వారి త్యాగాలు, వారు కార్చిన స్వేద రుధిరాలు వృధా పోవు.

వారి తనువలే మెట్లుగా చేసుకుని మనతల్లి భారతి సింహాసనాన్నధిష్టించనున్నది. తదుపరి మెట్టు కాగల అదృష్టం నీది..నాది.. మనందరిదీ..

- జై శ్రీరాం -

కరసేవ - కొన్ని విశేషాలు

* మీర్జాపూర్‌లో శవయాత్ర జరుగుతోంది. ఎవరో చెప్పారు. 'రామ్‌నామ్ సత్యహై' - అంటే అరెస్ట్ చేస్తున్నారని. మరి మౌనంగా శవాన్ని మోసుకెళ్ళడం ఎలా? ఒకాయనకు బ్రహ్మాండమైన ఐడియా వచ్చింది. అందరికీ నచ్చింది. 'ములాయం నామ్ సత్యహై' - అంటూ సాగిపోయిందా శవయాత్ర.
* గోరఖ్‌పూర్‌లో 'శిఖండి'ల (కొజ్జా) సభజరిగింది.' మేం కూడా కరసేవకు బయలు దేరుతున్నాం' అని ప్రకటించారు వారు. అంతేకాదు! 'ములాయం

గనుక మమ్మల్ని ఆపితే అతడినికూడా మాలో కలిపేస్తాం' అని బెదిరించారు కూడా.

* అక్టోబర్ 30న అయోధ్యలో కరసేవకై తరలివచ్చి సరయూ వంతెనపై బైఠాయించిన వారిలో ఒక విశేష కరసేవకుడు ఉన్నాడు. ఆయనకూడా తన యజమానితో కలిసి 200 కి.మీ. దూరంనడచి వచ్చాడు. తమను అయోధ్యకు పోనివ్వనందుకు, తన యజమానితో కలిసి 2రోజులు నిరాహారదీక్ష కూడా చేశాడు. ఆయన మెడలో ఒక బోర్డు మీద 'రామ భక్త భైరవదాస్' అని వ్రాసి ఉంది.. ఆయనెవరో మీరు గ్రహించే ఉంటారు.
* వారణాసిలో ఒకకోతి కరెంటు షాక్ తగిలి మరణించింది. ఇదేఅదనుగా కొందరు కరసేవకులు ఆకోతికి శవయాత్ర ప్రారంభించారు. శవయాత్రలో రామనామ స్మరణ, నినాదాలు ఇస్తూంటే, ఈ కోతిశవయాత్రను ఆపాలో వద్దో తెలియక భద్రతా దళాలవారు అయోమయంలో పడిపోయారు.
* వారణాసిలో ఒక భిక్షగాడు శంకరభజన మొదలు పెట్టాడు. ఎవరో అడిగితే'ఏం చేయాలి బాబు! ఈరోజుల్లో రామభజన చేస్తే జైల్లో పెడుతున్నారట కదా!' అని అమాయకంగా అన్నాడా భిక్షగాడు.
* ములాయం కరసేవకుల ధాటికి భయభీతుడైపోయాడు. చివరికి మారణాయుధాల చట్టంలో సవరణలు చేసి త్రిశూలాన్ని కూడా నిషేధించేసాడు. పాపం! తెలియక చాలామంది సాధువులు చిక్కుల్లో పడవలసివచ్చింది.
* సి.పి.ఐ.కి చెందిన అయోధ్య పార్లమెంటు సభ్యుడు మిత్రసేన్ యాదవ్‌కు కూడా కర్ఫ్యూపాస్ దొరకడం గగనమైంది. ఆఖరికి నిరాహారదీక్ష చేస్తానని బెదిరించిన తరువాత మాత్రమే 28వతేదీన అతడికి కర్ఫ్యూపాస్ లభించింది.
* ఆస్ట్రేలియా నుండి వందమంది పౌరులు రామజన్మభూమి ఉద్యమానికి తమ మద్దతును తెలియజేస్తూ తమ సంతకాలతో కూడిన ఒక తీర్మానాన్ని పంపించారు. ఆతీర్మానంలో ఈ విధంగా వారు పేర్కొన్నారు.

"ఆస్ట్రేలియానుండి క్రింది సంతకాలు చేసిన మేమందరము అయోధ్యలో రామమందిర నిర్మాణానికై కృషి చేస్తున్న శ్రీరామ కరసేవా సమితి కార్యకలాపాలన్నింటికీ హృదయపూర్వక సమర్థనను తెలియజేస్తున్నాము. అపవిత్ర కార్యానికి వ్యతిరేకత ఎదురౌతున్న విషయం విని మేమెంతో బాధపడ్డాం. ఏ రూపంలో ఎలాంటి ఆటంకం తలెత్తినా దానివి మేం వ్యతిరేకిస్తున్నాం. ఆలయ నిర్మాణానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న శక్తులను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం" క్రింది వారందరూ సంతకాలు చేశారు.

* అమెరికా నుండి కరసేవలో పాల్గొనందుకై అమెరికా వి.హిం.ప. ప్రధాన

కార్యదర్శి శ్రీమతి అంజలీ పాండే నాయకత్వంలో 30మంది సభ్యుల కరసేవా బృందం భారతదేశానికి వచ్చింది. శ్రీరామ కరసేవా సమితి పిలుపుమేరకు అమెరికాలో అన్ని ధార్మిక సంస్థలు, దేవాలయాలు, హిందూ సాంస్కృతిక సంస్థలు రామకథ, రామనామ సంకీర్తన, హవన్ మొదలైన కార్యక్రమాల ద్వారా భారతదేశంలో రామమందిర నిర్మాణ కృషికి మద్దతుగా అమెరికాలో జనజాగరణకై కృషి చేశాయని, ఆ కృషికి అద్భుతమైన ప్రతిస్పందన లభించిందని శ్రీమతి పాండే తెలియజేశారు.

* నాగపూర్ నుండి కరసేవకు తరలివెళ్ళిన ఒక విశేష బృందం ఉంది. వారిలో ప్రస్తుత కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు శ్రీ బన్వారీ లాల్ పురోహిత్, నాగపూర్ విశ్వవిద్యాలయ మాజీ వైస్-ఛాన్స్‌లర్, ప్రముఖ పార్శీ నేత శ్రీ జాల్. పి. గిమి, విదర్భ ప్రాంత ఆరెస్సెస్ సంఘచాలక శ్రీ గోపాలరావు ఠెలంగ్ ప్రభృతులు ఉన్నారు.
వీరంతా అయోధ్య వరకు వెళ్ళి వచ్చారు. అక్కడికి వెళ్ళి వారెవరూ అది మందిరం కాదంటే అంగీకరించరని శ్రీ గిమి అన్నారు.
* బీహార్ నుండి పెద్ద సంఖ్యలో వనవాసీ కరసేవకులు అయోధ్య దిశగా బయలుదేరారు. గోరఖ్‌పూర్ వద్ద పోలీసులు 2 1/2 వేల మంది వనవాసులను బలవంతంగా రైళ్ళలో నుండి దింపివేశారు. వారిని ముందుకు వెళ్ళనివ్వబోమంటూ పోలీసులు తుపాకులు ఎక్కు పెట్టారు. మరుక్షణం వారందరి చేతుల్లో విల్లంబులు ప్రత్యక్షమయ్యాయి. కొద్దిలో అక్కడ భీకర యుద్ధం జరిగేది. అదృష్టవశాత్తు ఆరోజు మహంత్ అవైద్యనాథ్‌జీ తన ఆశ్రమంలోనే ఉన్నారు. వారువచ్చి వనవాసులను శాంతింపజేయడంతో పోలీసులు గండం గడచి బైటపడ్డారు.
* బీహార్ నుండి 4గురు యాదవకుల నేతలు పెద్ద సంఖ్యలో అనుచర గణంతో కరసేవకు బయలుదేరారు. 'యాదవ కులానికే కళంకం లాంటి ములాయం సింగ్ సాగిస్తున్న పాపాల ప్రక్షాళనకే మేం అయోధ్యకు సాగుతున్నాం' అంటూ ప్రకటించారు.
* కరసేవకు తరలివచ్చిన వారిలో కేంద్ర మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ సన్నిహిత బంధువు ఒకాయన ఉన్నాడు. కాగా మండల్ కమిషన్ ఫేం పి.ఆర్. మండల్ స్వంత సోదరుడు కరసేవకునిగా తరలివచ్చాడు.
* రామ మందిర నిర్మాణ యత్నంలో పోలీసుల తుపాకి గుళ్ళకు గురై అసువులు బాసిన వారు అనేకులు. వారంతా అమరులే కాగా, దేశంలో అనేకచోట్ల అయోధ్యలో జరుగుతున్న సంఘటనలకు స్పందించి, మరణించిన సంఘటనలు

కూడా ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.

హర్యానాలోని హోషియార్‌పూర్‌లో వినయ్‌కుమార్ టిటూ అనే శివసేన కార్యకర్త అయోధ్యలో పరిణామాలకు వ్యధచెంది విషం తిని ఆత్మహత్య చేసుకున్నాడు.

కాగా, గ్వాలియర్ సంఘ కార్యాలయ సమీపంలోను, ఢిల్లీలోని సదర్ బజార్ ప్రాంతంలోను ఇరువురు యువకులు ఒళ్ళుకాల్చుకుని మరణించారు.

తమిళనాడులోని మధురైలో స్థానిక వి.హిం.పి. కార్యకర్త రంగరాజన్ టి.వి. వార్తలలో కరసేవ జరుగలేదని విని గుండె ఆగి మరణించాడు.

ఇంకా ఎన్నో సంఘటనలు ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నాయి.

* అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్ రామమందిర వివాదాన్ని రక్తపాతం లేకుండా పరిష్కరించవలసిందని భారత ప్రభుత్వానికి పిలుపునిచ్చారు.
* అయోధ్యలో సరయూ నదీ తీరాన జరిగే శవయాత్రలపై కూడా నిఘా ఉంచారు. మొదట్లో శవయాత్రలో నలుగురు మించి పాల్గొనరాదంటూ ఆంక్షవిధించారు. అయితే ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో 5గురిని అనుమతించారు. 'శవయాత్ర పేరున ఆరుగురు చొప్పున కరసేవకులు (శవంతో కలిపి) అయోధ్యలో ప్రవేశిస్తున్నారు' అంటూ వాపోయాడొక పోలీసు అధికారి.

న్యాయ వ్యవస్థనే ధిక్కరించిన ములాయం

ఉత్తరప్రదేశ్‌లో న్యాయస్థానాల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. వారి నెవరూ పట్టించుకునే వారే లేరు. ఒకప్పుడు కోర్టుతీర్పుకు ఎంతో విలువ ఉంటుందని భావించేవారం కానీ ములాయం ప్రభుత్వం ఈ అభిప్రాయం శుద్ధ తప్పని నిరూపించింది.

విశ్వహిందూ పరిషత్, బి.జె.పి.లు రామజన్మభూమి విషయంలో కోర్టు తీర్పుకు కట్టుబడి ఉండాలని చెప్పే ఈ పెద్దలు తాముమాత్రం స్వయంగా నిర్లజ్జగా కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూనే వచ్చారు.

రజ్జూభయ్యా పైనం:

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సహసర్ కార్యవాహ మాననీయ రాజేంద్ర సింహజీని అక్టోబర్ 26వ తేదీ ఉదయం 11.40 గం.లకు లక్నో విమానాశ్రయంలో విమానం దిగగానే నిర్బంధించారు. అరెస్ట్ వారెంట్‌గానీ, అరెస్ట్‌కు కారణాలు గానీ చూపకుండానే ఆయనను నిర్బంధించి, 150కి.మీ దూరంలోని జింకార్బెట్ నేషనల్ పార్క్ అతిథి గృహానికి తరలించారు. శ్రీ రాజేంద్ర సింహజీ (రజ్జూభయ్యా)కు ఈ మధ్యనే ఆపరేషన్ జరిగింది. అదృష్టా ఆయన లక్నో

మెడికల్ కాలేజి ఆసుపత్రిలో పరీక్ష చేయించుక'వలసి ఉంద.

శ్రీ రజ్జూభయ్యాకు సన్నిహితులైన లక్నో మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డా.అనిల్ కుమార్ జైన్ లక్నోలో హైకోర్టు బెంచిముందు ఒక పిటీషన్‌ను దాఖలు చేశారు. శ్రీ రజ్జూభయ్యాను లక్నో మెడికల్ కాలేజీకి గానీ, ఢిల్లీలోని ఎ.ఐ.ఐ.ఎం.ఎస్.కు గానీ వైద్య పరీక్షలు నిమిత్తం వెళ్ళేందుకు అంగీకరించాలని, ఆయన వెంట డా. ఎ.కె.జైన్ కూడా వెళ్ళడానికి అంగీకరించాలని ఆ పిటీషన్‌లో కోర్టును కోరారు. కోర్టు అందుకు ప్రభుత్వం నుండి అనుమతి సంపాదించమని ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశించింది. అయితే ఒకరోజు గడచినా అనుమతి లభించకపోవడంతో కోర్టు ఆ న్యాయవాదిపై ఆగ్రహాన్ని వ్యక్తపరుస్తూ పిటీషనర్ కానీ, డా. ఎ.కె. జైన్ గానీ శ్రీ రజ్జూభయ్యా వద్దకు వెళ్ళి, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించడానికి వీలుగా వారికి రవాణా సౌకర్యాలు వెంటనే ఏర్పాటుచేయాలని ఆదేశించింది. అయితే 29 వ తేదీ వరకు అందుకు కూడా ఎలాంటి ఏర్పాట్లు జరుగలేదు.

లక్నో మెడికల్ కాలేజీ లెక్చరర్ డా.జి.కే. సింగ్ లక్నో జిల్లా మెజిస్ట్రేట్ ముందు ఒక లిఖిత పూర్వక అభ్యర్ధనను ఉంచుతూ శ్రీ రజ్జూభయ్యాను వైద్య కారణాల దృష్ట్యా లక్నోకు దగ్గరలో ఉంచవలసిందిగా అభ్యర్ధించారు. మెజిస్ట్రేట్ ఆమేరకు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసారు కూడా. అయితే అధికార మదాంధ ప్రభుత్వానికి ఇవేవీ చెవికెక్కలేదు. ప్రభుత్వపు కర్కశత్వానికి ప్రతిఫలంగా శ్రీ రజ్జూభయ్యా అలా అనారోగ్యంతోనే, ఎటువంటి వైద్య సహాయం లేకుండా నిర్బంధంలో మగ్గారు.

ఢిల్లీ సమీపంలోని ఢక్కా గ్రామంనుండి 16మంది భక్తులు ఏటాజరిగే పంచకోసి పరిక్రమలో పాల్గొనేందుకై అయోధ్యకు బయలు దేరారు. లక్నోలోని ధర్మశాల వద్ద ప్రభుత్వం వారిని అరెస్టు చేసింది. వారు లక్నో హై కోర్టు ముందు పిటీషన్‌ను దాఖలు చేసారు. లక్నో హైకోర్టు వెంటనే వారిని విడుదల చేయవలసిందిగా ఆదేశాలు జారీచేసింది. వారు చట్టాన్ని అతిక్రమిస్తే తప్ప, కేవలం పరిక్రమకు వెళ్తున్నంత మాత్రాన నిరోధించడానికి వీలులేదని కోర్టు ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అయితే మళ్ళీ అదే రోజున, అంటే అక్టోబర్ 26న చార్‌బాగ్‌లోని జైన్ ధర్మశాల వద్దవారిని మళ్ళీ అరెస్ట్ చేశారు. ఈ సారి కోర్టు వారి అరెస్టును కోర్టు ధిక్కార నేరంగా పరిగణిస్తామని హెచ్చరిస్తూ వారిని విడుదల చేయమని ఆదేశించింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ హెచ్చరికనుగానీ, ఆ ఆదేశాన్ని గానీ ఏ మాత్రం ఖాతరు చేయలేదు. కోర్టు ధిక్కారంపై కోర్టు ఇచ్చిన నోటీసులకు కనీసం సమాధానం కూడా ఇవ్వలేదు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అదిలాబాద్ జిల్లా సంఘచాలకులు శ్రీ శంకరరావు

బిలోలికర్(న్యాయవాది), మరి 503 మందిని 'చౌదః కోసి పరిక్రమ'కై సాగుతుండగా ఫైజాబాద్‌లోని బిల్వర్ ఘూట్ రైల్వేస్టేషన్ వద్ద అరెస్ట్ చేసారు. అలహాబాద్ హైకోర్టులో తమ అరెస్ట్‌కు వ్యతిరేకంగా వారు రిట్ పిటీషన్‌ను దాఖలు చేసారు. హైకోర్టు వారిని నిర్బంధించడం అక్రమమని పేర్కొంటూ, 26వ తేదీలోగా వారిని ఫైజాబాద్‌కు వెళ్ళేందుకు అనుమతించమని ఆదేశించింది. చివరికు ఈ ఆదేశాన్ని ఫైజాబాద్ జిల్లా మేజిస్ట్రేట్‌కు ప్రత్యక్షంగా అందించడానికి హైకోర్టు కమీషనర్‌గా నియమించిన శ్రీ భరత్ సింగ్ అనే న్యాయవాదిని సైతం ప్రభుత్వం ఫైజాబాద్‌కు వెళ్ళనివ్వలేదు.

ఉన్నావ్ జైలులో నిర్బంధిత కరసేవకులకు ఉండడానికి ఎటువంటి సదుపాయం కల్గించలేదు. వారిని చలిలో, ఆరుబైట వదిలివేసారు. వారికి కనీసవసతులు కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించవలసిందని హైకోర్టులో ఒక పిటీషన్ దాఖలైంది. ఆ మేరకు తగు సదుపాయాలు కల్పించబడేటట్లు చూడవలసిందిగా కోరుతూ హైకోర్టు, జిల్లా మేజిస్ట్రేట్‌ను ఆదేశించింది. అయితే ఆ ఆదేశాన్ని ప్రభుత్వం ఏమాత్రం ఖాతరు చేయలేదు. ఆకరసేవకులు సూర్యచంద్రుల ఒడిలోనే జీవనం గడిపారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టులలో పోరాడుతున్న నేరానికి న్యాయవాదులను సైతం ప్రభుత్వం బెదిరించసాగింది. దాంతో శ్రీ హరిగురు శరణ్, తదితర న్యాయవాదులు ఏడుగురు అలహాబాద్‌లో లక్నో హైకోర్టు ధర్మాసనం ముందు పిటీషన్ దాఖలు చేసారు. కోర్టు వారిని అరెస్ట్ చేయరాదని ఆదేశించింది కూడా. అయితే కొద్దిరోజులలోనే జాతీయ భద్రతాచట్టాన్ని ప్రయోగించి ప్రభుత్వం వారిని జైళ్ళలో కుక్కింది. ఆచట్టం అయితే ఇక కోర్టులలో ప్రశ్నించే అధికారం కూడా ఉండదు కదా!

ఇవే కాదు. కరసేవకుల అక్రమ నిర్బంధాలు, వారి ఎడల అమానుష ప్రవర్తన తదితర అనేక విషయాలపై కోర్టులు అనేక ఆదేశాలు జారీ చేశాయి. అయినా అవేవీ ప్రభుత్వం లక్ష్య పెట్టలేదు. తన దమన నీతిని కొనసాగిస్తూనే పోయింది.

ఒక పత్రికా విలేఖరి ములాయం సింగ్‌ను ఈ విషయమై ప్రశ్నిస్తే ఆయన సమాధానం ఏమిటో తెలుసా?

'అలాంటి ఆదేశం తీసుకుని ఏ కరసేవకుడు నా దగ్గరకు రాలేదే?' అని.

పాపం! కరసేవకులకు తెలియదు. కోర్టు ఆదేశాలు తీసుకుని ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్ళి సంతకాలు పెట్టించుకుంటేనే ఆ ఆదేశాలకు విలువ ఉంటుందని.

* * *

పౌరహక్కుల సంఘాల నోళ్ళు పడిపోయాయా?

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గత కొద్ది కాలంలో ములాయం ప్రభుత్వం పైశాచిక కరాళనృత్యం సాగించింది. రాష్ట్రం పోలీసు రాజ్యంగా మారింది. ప్రజలు ప్రాథమిక హక్కులు హరించబడ్డాయి. పత్రికల నోళ్ళు నొక్కారు. నోరెత్తిన వారిపై ఖాకీల లాఠీలు నాట్యం చేశాయి. న్యాయ వ్యవస్థను ఛీత్కరించారు. పార్లమెంటరీ సాంప్రదాయాలకు తిలోదకాలిచ్చారు. మానవతా విలువలు మంటగలిశాయి. ప్రజాస్వామ్య విలువలు పత్తాలేకుండా పోయాయి. ప్రజా జీవనం దుర్భరంగా మారింది. ఒక్క మాటలో చెప్పాలంటె అధికార మదాంధత తలకెక్కిన రాక్షసరాజ్యం ఉత్తర ప్రదేస్ ప్రజలగుండెలపై పైశాచిక నాట్యం చేసింది.

అయినా దేశంలో పౌరహక్కుల సంఘాలకు, అమ్నెస్టీలకు, తార్కుండే, రాజేంద్ర సచార్‌లకు నోట మాటరాలేదు. లక్షలాది ప్రజల ప్రాథమిక హక్కులు మంటగలిసిపోతున్నా వీరికి చలనం కలుగలేదు. కాశ్మీర్‌లో దేశద్రోహులైన తీవ్ర వాదులపై జగ్‌మోహన్ గత్యంతరలేని పరిస్థితులలో కాల్పులు జరిపిస్తే, గొంతులు చించుకుని 'మానవ హక్కులు ఉల్లంఘన ప్రజాస్వామ్య హత్య' అంటూ గగ్గోలు పెట్టిన ఈ పెద్దలకు యు.పి.లో మూలాయం మూర్ఖ ప్రభుత్వం దారుణ మారణకాండ, అణచి వేతను ఖండించడానికి నోళ్ళు పడిపోయాయా?

గత నెలరోజులుగా యు.పి. ప్రభుత్వం అత్యంత హేయమైన రీతిలో ప్రజానీకంపై దమనకాండకు దిగింది. సభ్య సమాజం తలదించుకునే విధంగా వారు ప్రజానీకంపై అత్యాచారాలు సాగించారు. రోజులు గడుస్తున్నకొద్దీ హృదయ విదారకమైన దృశ్యాలెన్నో వెలుగు చూస్తున్నాయి. హృదయాన్ని కదిలించి వేసే సంఘటనలు బైటపడుతున్నాయి.

రైళ్ళలో ప్రయాణిస్తున్న అనేకమంది ప్రయాణీకులను వారు కరసేవకులనే మిషతో అనేక రకాల బాధలకు గురిచేసారు. దారి మధ్యలో, అడవులలో అర్ధరాత్రి చలిలో వారిని దింపేశారు. వారి సామాగ్రిని నడుస్తున్న రైళ్ళలో నుండి బైటకు విసిరివేశారు. మహీళలు, వృద్ధులు అనే విచక్షణ కూడా ఏమాత్రం చూపించలేదు.

కరసేవకులను నిర్బంధించిన అనేక తాత్కాలిక జైళ్ళల్లో వారికి కనీసావసరాలను కూడా కల్పించలేదు. స్త్రీలకోసం ప్రత్యేక ఏర్పాట్లు లేవు. త్రాగేనీరు, భోజనం, మలమూత్ర విసర్జన ఏర్పాట్లు మొదలైనవి ఏవీలేవు. అదే ప్రదేశాన్ని అన్ని పనులకు వాడుకోవలసి రావడంతో అనేక తాత్కాలిక జైళ్ళల్లో కరసేవకులు తీవ్ర అస్వస్థతకు గురి కావడం జరిగింది. వారికి ఎటువంటి వైద్య సదుపాయాలు కల్పించబడదు.

అనేక జైళ్ళలో కరసేవకులపై అమానుషంగా లాఠీచార్జిలు, కాల్పులు జరిపారు. వాటిలో అనేకులు గాయపడడమో, మరణించడమో జరిగింది.

ఝాన్సీలో మూడు రోజులపాటు ఆహారంలేక ఆకలితో అలమటిస్తున్న కరసేవకులు భోజనం పెట్టమని అడిగి నందుకు పోలీసులు వారిపై కాల్పులు సాగించారు. ముగ్గురు కరసేవకులు మరణించారు. అనేకులు గాయపడ్డారు.


ఉరాయ్ జైలులో నిర్బంధంలో ఉన్న కరసేవకులపైన కూడా పోలీసులు అమానుషంగా లాఠీచార్జీ సాగించారు. జైలులో ఉన్న కరసేవకులకు స్థానిక ప్రజలు తెచ్చిన ఆహారాన్ని విసిరికొట్టారు. నిరసన తెలిపినందుకు ఆప్రజానీకాన్ని కూడా విచక్షణా రహితంగా తరిమికొట్టారు. జైలులోపల సాగిన లాఠీచార్జీలో అనేకమంది కరసేవకుల తలలు పగిలాయి. ఇంకా అనేక తాత్కాలిక జైళ్ళల్లో కూడా కరసేవకుల ఎడల పోలీసులు ఎంతో క్రూరంగా వ్యవహరించినట్లు వార్తలు వస్తున్నాయి.

న్యూఢిల్లీ మానవ హక్కుల సమితి: యు.పి. ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా గళమెత్తిన మానవ హక్కుల సంఘం ఇదొక్కటే. ఈ సమితి సభ్యులు ఢిల్లీ హైకోర్టు సీనియర్ న్యాయవాది శ్రీ ఆర్. పి.బన్సన్, మరొక న్యాయవాది శ్రీ ఎస్.పి. పాండేలు ఆరాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘనపై విచారణ సాగించేందుకు అక్టోబర్ 27వ తేదీ యు.పి.కి వెళ్ళారు. ప్రయాణిస్తున్న లక్నో మెయిల్ కూడా పోలీసుల దమనకాండకు గురిఅయింది. పోలీసుల దుడుకుతనానికి పోలీసుల దమనకాండకు వారు ప్రత్యక్ష సాక్షులు. ఢిల్లీకి తిరిగివచ్చిన పిదప వారు ములాయం సింగ్ ప్రభుత్వం సాగిస్తున్న అత్యాచారాలపై ప్రభుత్వానికి, సుప్రీంకోర్టుకు ఒక నివేదికను సమర్పించారు.

అత్యంత ఆశ్చర్యజనకమైన విషయం. ఏమిటంటే ఇంత జరుగుతున్నట్లు పేపర్లలో స్పష్టంగా వస్తున్నా తథాకదిక మానవ హక్కుల సంఘాలు నోరు మెదపకపోవడం. దీనిని బట్టి స్పష్టంగా అర్థమయ్యే విషయం ఒకటి వుంది. వీరి దృష్టిలో యు.పి. ప్రజలు, అశేష హిందూ ప్రజనీకం మనుషులుకాదు. మనుషులను కాల్చి చంపే కాశ్మీర్, పంజాబ్ తీవ్ర వాదులు, ఆంధ్రా నక్సలైట్లు తదితర నరరూపరాక్షసులే వీరి దృష్టిలో మానవులు. ఆ కిరాతకుల హక్కులు కాపాడడమే వీరి మానవ హక్కుల సంఘాల లక్ష్యం.

* * *

'ఘర్మజలమ్ముల, రుధిర స్రవమ్ముల ధర్మరక్షణకు...'





'ఈ అమరవీరులను గన్న వీరమాతలెవరో!'

గుండెలోతుల్లోంచి పొంగెనావేశమ్ము
గుండ్ల దెబ్బలకైన వెరువలోము



'సరయూ నదిపై కరాళ నృత్యం'

ఈ 'మగతనం' దేవాలయాల రక్షణకు కూడా చూపితే...



